విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 10 సెప్టెంబరు 2025 8 పేజీలు

దసరా ఉత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 22వతేదీన నుంచి బెజవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు ప్రారంభకానున్నాయి. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వరస్వామి స్వామి వారి దేవస్థానంలో జరిగే దసరా ఉత్సవాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం ఉన్నతాధికారులు, అర్చకులు అహ్వానించారు. మంగళశారం సీఎం క్యాంప్ కార్యాలయంలో -మిగతా 2 లో ...

రేపటి నుంచి 'చేనేత అధ్యయన యాత్ర'

-పెడన నుంచి ప్రారంభం
-హాజరుకానున్న రామకృష్ణ

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా చేనేత పరిశ్రమ రక్షణకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'చేనేత అధ్యయన యాత్ర' నిర్వహించనున్నారు. ఈ యాత్రను ఈ నెల 11వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు కృష్ణా జిల్లా పెడన పట్టణంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు తెలిపారు. కృష్ణా జిల్లాలో యాత్ర రెండు రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి -మిగతా 2 లో ...

మహానటుడు గరికిపాటి రాజారావు

జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా మాభూమి నాటకం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన మహా నటుడు, దర్శకుడు కళాతపస్వి డా.గరికిపాటి రాజారావు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. గరికిపాటి రాజారావు 62వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం, మల్లయ్యలింగం భవన్‌లో గరికపాటి రాజారావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి మాట్లాడారు. గరికిపాటి రాజారావు పేదలకు ఉచిత వైద్యం చేయడం, అనేక మంది నటులను వెండితెరకు పరిచయం చేయడం, పుట్టిల్లు సినిమాతో జమునను గొప్ప నటీమణిగా తీర్చిదిద్దిన ఘనతల్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ మాదాల రంగారావుని కృష్ణని -మిగతా 2 లో ...

మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : అధికారుల మొండు వైఖరి విడనాడి కాంట్రాక్ట్ వర్కర్స్‌కి వెంటనే జీతాలు విడుదల చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ వర్కర్స్‌గా చేస్తున్న కార్మికులకు సక్రమంగా జీతాలు అందకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి తక్షణమే జీతాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్టర్ వర్కర్స్‌గా 60 ఏళ్లు నిండాయని కొంతమందిని విధుల నుంచి తొలగించారని, అలాగే కొంతమంది పదవి విరమణ పొందడంతో వారి పని అంత ప్రస్తుతం చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లపై పరి భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల నిండాయని -మిగతా 2 లో ...

చెరువుల అభివృద్ధి

-ట్రిపుల్ ఆర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
-8 చెరువులకు రూ.14.19 కోట్లతో పనులకు ప్రతిపాదనలు : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీ కరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువులపై ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా -మిగతా 2 లో ...

యూరియా సరఫరా, పంపిణీ పై సీఎం తీవ్రంగా పరిగణిస్తూ ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామాల్లో రైతుకు ఔట్రీచ్ కార్యక్రమం ద్వారా యూరియా సరఫరా పై ఆందోళన వద్దని, నిరంతరం సరఫరా జరుగుతుందని అవగాహన కలిగించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అన్నారు.

వివరాలు 4 లో ...

జల్‌జీవన్‌మిషన్ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తాడికొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు సరఫరాకు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన పనులను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దసరా ఉత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఈవో శీనానాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ అర్చకులు పాల్గొన్నారు.

మహానటుడు గరికిపాటి రాజారావు

అల్లు రామలింగయ్య అని తదితర ప్రముఖులను సినిమా రంగానికి పరిచయం చేసిన వ్యక్తి రాజారావుని అన్నారు. ఆ మహానుభావుని తలుచుకోవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు. డా. రాజారావు ఆశయాల పునాదిపై ప్రజానాట్యమండలి నిత్యం అనేక కళారూపాలతో ప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి మిట్టపల్లి మహేంద్ర అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి మేడా హనుమంతరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల్ నాసర్, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, బండారు యశ్వంత్ శశి, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు చెవుల పున్నయ్య, సీనియర్ కళాకారులు నూతలపాటి చిన్న, ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పదవి విరమణ చేసిన వారి కుటుంబంలోని సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీతాలు సక్రమంగా పడకపోవడంతో అద్ది ఇళ్లల్లో ఉండేవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు వెల్లడించారు. వీరికి తక్షణమే జీతాలు వేయాలని లేనిపక్షంలో మరింత ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక లక్ష్మయ్య, శీరంశెట్టి వెంకటేశ్వరరావు, గుర్రం దుర్గారావు, కోటేశ్వరావు, దుర్గా, వీరమ్మ, సంధ్యారాణి, ముకుందమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధి

ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు.ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువులు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీఆర్‌లు ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి, డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్‌మిషన్ పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్‌తో కలిసి తాడికొండ నియోజకవర్గ పరిధిలో జల జీవన్ మిషన్, ఇతర పథకాల ద్వారా మంజూరు చేసిన త్రాగునీటి సరఫరా పనులపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తాడికొండ, ఫిరంగిపురం, మేడికొండూరు తుళ్లూరు మండలాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న నీటి సరఫరా పంపిణీ పైపులైను, నీటి వనరుల పెంపుదల, ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు మరమ్మత్తు పనులపై పురోగతిపై గ్రామాల వారీగా అధికారులతో సమీక్షించి, పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సూచనలు అందించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంచినీటి సరఫరా మెరుగుదలకు సంబంధించి అవసరమైన చిన్న, మధ్యతరహా పనులకు ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారుచేసి అందిస్తే అనుమతులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెద్ద పనులకు సంబంధించి రెండు వారాల్లో ప్రతిపాదన సిద్ధం చేసి రాష్ట్రస్థాయిలో అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు 70 నుంచి 80 శాతం పూర్తయిన వాటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పూర్తి అయ్యేలా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, డిఈ ఏ రామకృష్ణ, వెనిగండ్ల సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి జయరామయ్య, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల ధీరుడు సురవరం

-సంస్మరణ సభలో సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మైలవరం: గొప్ప మార్క్సిస్టు మేధావి, అనర్గల ప్రసంగాలతో ప్రజలను ముగ్ధులను చేస్తూ ఉద్యమస్ఫూర్తిని రగిలించిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ప్రజా పోరాటాల ధీరుడని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు కొనియాడారు. మైలవరంలోని శ్రామికవాడలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బుట్టి రమేష్ అధ్యక్షతన సువరం సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీహెచ్ కోటేశ్వరరావు సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించి చిన్నతనంలోనే ఆయన కమ్యునిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకునిగా జాతీయస్థాయి వరకు ఎదిగారని తెలిపారు. విద్యార్థి యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక విజయాలు సాధించి అలుపులేని నాయకుడుగా ప్రసిద్ధి చెందారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు ఉద్యమంలో ప్రముఖమైన పాత్ర వహించారన్నారు. సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి కార్యదర్శిగా ఉంటూ పార్టీ పురోగతికి ప్రజాసంఘాల నిర్మాణానికి పెద్దఎత్తున కృషి చేశారని తెలిపారు. దేశ వ్యాపిత భూ ఉద్యమాలకు సారథ్యం వహించి మైలవరం ప్రాంతాంలోని పోరాటాలకు స్వయంగా పాల్గొని ఎన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు. బి.రత్నకుమారి, ధనమ్మ, ధర్మ, పి. సాంబయ్య, సోమయ్య, బాలస్వామి, గురవయ్యు, యేసుపాదం, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'చేనేత అధ్యయన యాత్ర'

(మొదటి పేజీ తరువాయి)

బత్తురి మోహనరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌లు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రిబేట్, యార్న్ సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ, మార్కెటింగ్ ఇన్సెంటివ్ బకాయిలు కలిపి రూ.127.87 కోట్లు బకాయిగా ఉన్నాయని నేతలు తెలిపారు. వీటిని తక్షణమే విడుదల చేసి సహకార సంఘాలు, చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చేనేత సహకార సంఘాల పాలకవర్గ ఎన్నికలు వెంటనే జరపాలని, మగ్గం ఉన్న ప్రతి నేతన్న కుటుంబానికి నేతన్న భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.36 వేలు ఇవ్వాలని కోరారు. చేనేత పరిశ్రమకు పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. మిల్లు యజమానులకు అనుకూల విధానాలు అమలు చేయడంతో నేతన్నలు తీవ్రమైన కష్టాలు పడుతున్నారు. ఆదాయం తగ్గిపోవడం, అప్పులు పెరగడం, ఆత్మహత్యలు, ఆకలి మరణాలు పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. అందువల్లే సంఘటిత పోరాటం తప్ప మరే మార్గం లేదని పేర్కొన్నారు. చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం తక్షణం పరిష్కరించాల్సిన 24 ప్రధాన సమస్యలను నాయకులు జాబితా చేశారు. 2014-24 వరకు పెండింగ్‌లో ఉన్న రూ.127.87 కోట్ల సబ్సిడీలు, రిబేట్, పావలావడ్డీ, త్రిఫ్ట్ ఫండ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్‌లు విడుదల చేయాలి. చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గ ఎన్నికలు జరపాలి. 1985 చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేసి, పవర్‌లూమ్స్‌పై నియంత్రణ విధించాలి. చేనేతపై విధించిన జీఎస్టీ రద్దు చేయాలి. నేతన్న భరోసా పథకం ద్వారా రూ.36 వేలు అందించాలి, ఇది మగ్గం, ఉపవృత్తులు నేసేవారికి కూడా వర్తించాలి. ధర్మవరం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం చేనేత వస్త్రాలు తప్పనిసరి చేయాలి. జౌళి శాఖ నుంచి చేనేతను వేరు చేసి ప్రత్యేకంగా రక్షించాలి. చేనేత బ్యాంకు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. ఎగ్జిబిషన్లలో పవర్‌లూమ్ వస్త్రాల విక్రయాన్ని నిషేధించాలి. నాలుగు నెలలకొకసారి అఖిలపక్ష చర్చలు నిర్వహించాలి. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలి. ప్రతి కార్మికుడికి మూడు సెంట్ల ఇంటి స్థలం, ఉచిత ఇల్లు, వర్క్‌షెడ్ కల్పించాలి. సిల్క్ రాయితీని రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచాలి. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందరికీ వర్తింపచేయాలి. ముద్ర రుణాలు సబ్సిడీతో ఇవ్వాలి. చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో 6 నెలల పాటు నెలకు రూ.5 వేలు ఇవ్వాలి. కడప జిల్లా మైలవరం, వెంకటగిరి భూసమీకరణ భూములపై చేనేత ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఆత్మహత్యలు చేసిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కొత్త మాధవరం గ్రామంలో భూమి అన్యాక్రాంతం కేసుపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి. రంగులు, రసాయనాలు, నూలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలి. చేనేత రక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేనేత వస్త్రాల వినియోగం ప్రోత్సహించాలి. 50 ఏళ్లు నిండిన దంపతులకు చేనేత పెన్షన్ ఇవ్వాలి. ఈ అధ్యయన యాత్రలో చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్స్, పార్టీలకు అతీతంగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల గిరి, ఉపాధ్యక్షులు బొడ్డు ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి బండి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యూరియా, ఎరువులకు కొరత లేదు

పకడ్బందీగా సరఫరా... కచ్చిత సమాచారానికి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లాలో యూరియా, ఎరువులకు ఎక్కడా కొరత లేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో ముచ్చటించి ప్రస్తుతం వ్యవసాయ కార్యకలాపాలు, ఎరువుల పంపిణీ, ఎరువుల వినియోగంపై మాట్లాడారు.

లక్ష్మీపురంలో డ్రోన్ సహాయంతో నానో యూరియాను స్ప్రే చేసే విధానం డెమోను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 4,003 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని. మరికొంత యూరియా మార్గమధ్యంలో ఉందని వివరించారు. వరి నాటు వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చని.నాటు వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చన్నారు.రెండు,మూడో విడతల్లో అధిక దిగుబడులకు, పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు యూరియాకు బదులు నానో యూరియాను స్ప్రే చేసుకోవచ్చని.ఇందుకు అవసరమైన డ్రోన్లను సమకూర్చేందుకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భయాందోళనకు గురిచేసేలా సోషల్ మీడియాలో వదంతులను వ్యాప్తి చేస్తే చర్యలు తప్పవన్నారు. అన్నదాతలకు ప్రతిఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. అపోహలను నమ్మవద్దని ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. గత మూడు రోజులుగా దాదాపు 82 వేల మంది రైతులను కలిసి ఎరువులపై అవగాహన కల్పించడం జరిగిందని.ఆన్‌లైన్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ నెల 16 తేదీ అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోటీల పోస్టర్‌ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం ఆవిష్కరించారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన కృష్ణాజిల్లా గన్నవరం మండలం బాహు బలేంద్రుని గూడెం గ్రామ కాపురస్తురాలై **అపుటుపల్లి శ్రీనివాసరావు గారి భార్య అవుటుపల్లి ఉషారాణి** వారి స్త్రీ ధనకు సొమ్ముతో క్రయమును పొంది వారి స్వాదిన హక్కు భుక్తములలో ఉండియున్న బాహు బలేంద్రుని గూడెం గ్రామ **రీ సర్వే నెంబర్ 146/5 @** లేఅవుట్ ఉత్తర్వుల నెంబర్ **ఆర్‌సిఏ నెం669/2006 రూ ఫ్లాట్ నెంబర్ 45 రూ** దాకల చదరపు గజాలు 96 లు నివేశన స్థలము సదరు స్థలములో ఉండియున్న ఆర్‌సిసి బిల్డింగును మరియు ఫ్లాటు నెంబర్ 51 రూ దాకల చదరపు గజాలు 96లు నివేశన స్థలము సదరు స్థలములో ఉండియున్న ఆర్‌సిసి బిల్డింగు వగైరాలతో సహా కూడిన ఆస్తిని నా క్లయింట్ అయినా **అపుటపల్లి ఉషారాణి గారి** స్వాధీన హక్కుభుక్తములలో ఉండి ఉన్నవి సదరు ఆస్తులను నా క్లయింట్ సోదరుడు అయిన **లింగాల రామచంద్రారావు గారి కుమారుడు లింగాల వెంకటేశ్వరావు** కి మరియు నా క్లయింట్ కుమారుడు అయిన **ఆవుటపల్లి శ్రీనివాసరావు గారి కుమారుడు ఆవుటపల్లి రాజేష్** లకు రిజిస్టర్డ్ వీలునామా ద్వారా చెంద చేయవలెనని నిర్ణయించుకొని ఉన్నారు. నా క్లయింట్ తాలూకు ఆస్తులను గురించి మరియు వీలునామారాయుట గురించి ఎవరికైనా అభ్యం తరములు తగాయిదాలు దావాలు ఉన్నయెడల ఈ తేదీ లగాయితు **8 రోజులలోపు** తెలియ పరచగలరు. లేనియెడల మీ అభ్యంతరములు చెల్లనేరవు.

జి వీ రత్నం
అడ్వకేట్, గన్నవరం

గ్రామాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర-విస్సన్నపేట : పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి ప్రణాళికలపై బుధవారం స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు, వార్డు సభ్యులకు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామాభివృద్ధి, తాగునీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, నిధుల వెసులుబాటుపై అధికారులు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, వెలుగు ఏపీఎం జమలయ్య, మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు నాదెళ్ల నాగమణి, శిక్షకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ : ఇద్దరి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల : మండలంలోని గనిఆత్కూరు గ్రామానికి చెందిన దంపతులు ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం వెళ్లేందుకు గాను ద్విచక్ర వాహనం పై వెళుతుండగా ఎర్రుపాలెం మండలం, తక్కెళ్లపాడు గ్రామ చెరువు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కంచికచర్ల మండలం, గని ఆత్కూరుకు చెందిన దామినేని శ్రీనివాస్, రజినీ దంపతులు ఉప్పలమ్మ కొలుపు కోసం పూజారిని మాట్లాడేందుకు అయ్యవారిగూడెం బైక్‌పై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న కంచికచర్లకు చెందిన కోళ్ల దాణా లారీ వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. వీరికి అబ్బాయి,అమ్మాయి వున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముసాఫిర్ ఖానాకు కరెంట్ కట్

- రూ.లక్షకు పైగా బిల్లు పెండింగ్
- ఫీజు తొలగించిన విద్యుత్ సిబ్బంది
- సాయంత్రానికి విద్యుత్ పునరుద్ధరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పంజా సెంటర్ వద్ద ఉన్న ముసాఫిర్ ఖానాకు కరెంట్ ను కట్ చేశారు. గత నెల కరెంట్ బిల్లు రూ.లక్షకు పైగా వచ్చింది. రూ.లక్షకు పైగా బిల్లులు నేరుగా చెల్లించే అధికారం వక్ఫ్ బోర్డు సీఈవోకు ఉండదని, చైర్మన్ సంతకం చేశాకే చెల్లించాల్సి ఉంది. అయితే మంగళవారం కరెంట్ కట్ చేయడానికి విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చారని తెలిసిన వెంటనే సీఈవో స్పందించి రెండు రూ.50వేలు చొప్పున చెక్కులు పంపారు. అయినా విద్యుత్ సిబ్బంది పట్టించుకోకుండా బిల్లు జమ కాలేదనే కారణంతో ఫీజు తొలగించారు. వక్ఫ్ బోర్డ్ అధికారులు సాయంత్రానికి బ్యాంకులో డబ్బులు జమ చేశారు. దీంతో సాయంత్రం ఆరు గంటల సమయంలో విద్యుత్ ను పునరుద్ధరించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రాంచ్‌కు ఎన్నికల నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయవాడ: ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియాలోజిస్ట్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రాంచ్‌కు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు స్టేట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పదవి. ఉపాధ్యక్షుడు. కార్యనిర్వాహక సభ్యులు శ్రీకాకుళం. విజయ నగరం విశాఖపట్నం కాకినాడ భీమవరం గుంటూరు నెల్లూరు అనంతపురం బ్రాంచెస్ నుంచి నామినేషన్స్ స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు అక్టోబర్ 1 నుంచి 5వ తేదీవరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు తారక ప్రసాద్ తెలిపారు. ఈ నామినేషన్లను ఈ నెల 17న రాష్ట్ర సెక్రటరీ మదన్మోహనరెడ్డికి పంపించాలని కోరారు.

మలెంపాటి బాల భాస్కరరావు 53వ వర్ధంతి

విశాలాంధ్ర, మచిలీపట్నం : భూమి ఉన్నోడే రాజని పేద ప్రజలకు కూడా భూమి ఉండాలని సంకల్పంతో ఆయన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మలెంపాటి బాల భాస్కరరావు నీ గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా భావించాలని సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. మంగళవారం స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో మలెంపాటి బాల భాస్కరరావు 53వ వర్ధంతిని శిరం శెట్టి వెంకటేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలెంపాటి బాల భాస్కరరావు దివి తాలుకా నిమ్మగడ్డ గ్రామానికి చెందిన ఈయన పేదలకు భూమి ఉండాలనే సంకల్పంతో చల్లపల్లి జమీందారి ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచాలని ఆ విషయమై కొందరు ఈయనను దారుణంగా హత్య చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతంలోని ప్రజలు ఆయన స్తూపం వద్ద ఒక దేవుడిగా ఇదే రోజున ఒక పండుగ వాతావరణం మధ్యన ఆయన స్ఫురించుకుంటారని ఆయన తెలిపారు. కేంద్రంలోని ప్రభుత్వం హిందూ మతం గురించి లేవనెత్తుకొచ్చి మన మధ్య ఉన్న బంధాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అనుసరిస్తున్న విధానాన్ని ఆయన దుయ్యబట్టారు. 17 మెడికల్ కాలేజీలు ఇవ్వగా వాటిని ఈ రోజున ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల హామీల్లో భాగంగా పట్టణాల రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్ల భూమిని ఇస్తామని నేటి వరకు ఆ మాట నిలబెట్టుకోలేదని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. 32 మంది ప్రాణం త్యాగం చేసి నిలబెట్టుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని నేడు ఆదానికి దోచిపెట్టడాన్ని ఆయన విమర్శించారు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోదాటి నారాయణరావు మాట్లాడుతూ మలెంపాటి బాల భాస్కరరావు విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు చేశారని మనం ఈరోజు నాయన తెలుసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటువంటి మహనీయుల నుండి మనం ఎంతో నేర్చుకోవాల్సిన అవశ్యకతతో పాటు వారి ఆసియాల కోసం మనందరం పోరాడాలని ఆయన అన్నారు. సిపిఐ నాయకులు దేవ భక్తుల నిర్మల మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ అనేది ప్రాంతీయ పార్టీ కాదని జాతీయ పార్టీని ఎంతోమంది మేధావుల ఆలోచన విధానం వారి నిర్మాణంతో ఏర్పడిన పార్టీ అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా మలెంపాటి బాల భాస్కరరావు ప్రాణ త్యాగాన్ని మనందరం గుర్తు చేసుకోవాలని అటువంటి వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని ఆమె అన్నారు. తొలుత దేవా భక్తుని నిర్మల మలెంపాటి బాల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, సహాయ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, ఓడుగు రత్నకుమారి, తురక లక్ష్మయ్య, కర్నాటి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీబీలో రూ.421 కోట్ల వ్యాపారం

విశాలాంధ్ర-గంపలగూడెం : కేడీసీసీబీ గంపలగూడెం బ్రాంచ్ లో రూ.421 కోట్ల వ్యాపారం సాధించి జిల్లా వ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచిన ఘనత గంపలగూడెం బ్రాంచ్‌దేనని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం ప్రోగ్రాం గర్వంగా ప్రకటించారు. ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక సహకార కేంద్ర బ్యాంకులు జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బ్యాంక్ సిబ్బంది కృషి, రైతుల విశ్వాసం, సహకార సంఘాల చురుకైన సహకారం ఫలితమని అభినందించారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా 50 లక్షల రూపాయలవిలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను స్వయంగా తన చేతుల మీదుగా రైతులకు అందజేశారు. రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని, సొసైటీలకు మరియు రైతులకు మధ్య బ్యాంక్ వారధిగా వ్యవహరిస్తుందని, సహకార రంగం ద్వారా ప్రతి రైతుకు ఆర్థిక భద్రత కల్పించడమే తమ లక్ష్యమని, గంపలగూడెం బ్రాంచ్ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర బ్రాంచ్‌లు కూడా రైతులకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఖాతాదారుల డబ్బులు రక్షించాలన్నారు. వినియోగదారులు ఓటిపి, పాస్‌వర్డ్‌ల వంటి గోప్య వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పరాదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు వచ్చిన వెంటనే బ్యాంకును సంప్రదించాలని సూచించారు. చివరగా, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి లాభసాటిగా ముందుకు సాగేందుకు కె.డి.సి.సి బ్యాంక్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమజంట వివాదం - గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-విస్సన్నపేట : ప్రేమజంట మధ్య తలెత్తిన వివాదం కాస్తా గ్రామస్తులు ఆందోళన చేసేస్థాయికి చేరిన ఘటన విస్సన్నపేటలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని చంద్రుపట్ల తండా గ్రామానికి చెందిన ఒక యువతి, తాతకుంట్ల తండా గ్రామానికి చెందిన యువకుడు గత ఏడాది కాలంగా ప్రేమించుకున్నారు. ఇద్దరూ కలిసి సోమవారం ఇంట్లో తెలియకుండా విజయవాడ వెళ్లారు. అక్కడ ఇరువురి మధ్య వివాదం తలెత్తగా, ప్రేమికుడు యువతిని సోమవారం సాయంత్రం సమయంలో విజయవాడ బస్టాండ్‌లో వదలి వెళ్లిపోయాడు. యువతి సామాజిక మాధ్యమాల్లో తాను చనిపోతానంటూ పోస్టింగ్ పెట్టడంతో గుర్తించిన పోలీసుశాఖ అప్రమత్తమై, సదరు జంటను అదుపులోకి తీసుకున్నారు. యువకుడిని మంగళవారం తిరువూరు సర్కిల్ కేంద్రానికి విచారణ నిమిత్తం పంపి, యువతిని వారి కుటుంబసభ్యులకు అప్పగించే ప్రయత్నం చేశారు. ఇరువురూ గిరిజన సామాజికవర్గానికి చెందినవారు కావటంతో తమ కులం పెద్దల సమక్షంలో ఇరుకుటుంబాల మధ్య చర్చలు జరిపి వివాహం చేసే ప్రయత్నం చేసేవారమని, లేకుంటే పోలీసుశాఖ ఇరువురికీ కౌన్సిలింగ్ చేసి వివాహ దిశగా ప్రోత్సహించాలి మినహా పెళ్లి చేయటమేంటంటూ యువతి కుటుంబసభ్యులతో ఆందోళనకు దిగారు. పోలీసులు నచ్చచెప్పి, కుటుంబసభ్యులకు నచ్చచెప్పటంతో వివాదం ముగిసింది.

రైతులకు సరిపడా యూరియా : కోగంటి

విశాలాంధ్ర - కంచికచర్ల : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నదని, కంచికచర్ల వీరులపాడు మండలాల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నదని కంచికచర్ల మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోగంటి మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మాట్లాడుతూ కంచికచర్ల, వీరులపాడు మండలాల రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాలలో ప్రస్తుతం 2541 మెట్రిక్ టన్నుల యూరియా కొత్తగా అందుబాటులోకి వచ్చిందని, ఇంకనూ వ్యాపారుల వద్ద 128 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, సొసైటీ వద్ద మరో 15 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగరాల సౌమ్య సహకారంతో నందిగామ నియోజకవర్గంకు సరిపడినంత యూరియా సరఫరా అవుతున్నదని, రైతులు అధైర్యపడవద్దని కోగంటి ఈ సందర్భంగా తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని నలుగురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సిఫారసు మేరకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసిలు చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ రోగుల కుటుంబసభ్యులకు అందచేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని ఈ పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లా ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కృత్తివెన్ను : ఈనెల 10వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు.

CHANGE OF NAME
I, Mohammad Khaza Nisiruddin Niaz (Old Name), S/o. Mohammad Azizuddin Ahmed residing at # 101, Lakshmi Nilayam, Manikanta Nagar, KV Kandrika, Vijayawada, NTR District-520015 India. I have changed my name to **Mohammed Khaja Naseeruddin Niaz** (New Name). Hence forth I will be known as MOHAMMED KHAJA NASEERUDDIN NIAZ

పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండరాదు

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక ప్రకాశం బ్యారేజ్, విద్యాధరపురం, గొల్లపూడి బైపాస్ రోడ్, ఊర్మిళ సుబ్బారావు నగర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, వన్‌టౌన్ కెనాల్ రోడ్, వినాయకుని గుడి ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలితో మాట్లాడుతూ తోపుడుబండ్లు సక్రమంగా పని చేస్తున్నాయా, నీలిరంగు డబ్బా, పచ్చ రంగు డబ్బాలో ఎలాంటి వ్యర్థాలను సేకరిస్తారు, పారిశుధ్య నిర్వహణలో వారికయినా ఏమయినా సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ జరగాలని, వ్యర్థాల సేకరణలో ఎలాంటి జాప్యం ఉండరాదని, ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాలను సేకరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో

సీఎంవోహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలి

శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో మంగళవారం వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖాధిపతులందరూ సమన్వయంతో పని చెయ్యాలని, ఇంజనీరింగ్ అధికారులు వర్క్స్ డివిజన్, ప్రాజెక్టు డివిజన్ సమన్వయం చేసుకొని పనుల్లో జాప్యం లేకుండా చేయాలన్నారు. కొండ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా సంతృప్తికరంగా లేదని, దానికి ఒక పరిష్కారాన్ని తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మరుగుదొడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ముఖ్య ప్రదేశాల్లో మరుగుదొడ్లతో పాటు స్నానపు గదులు కూడా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు కే.ప్రభుదాస్, కే.షమీ, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, యుసిడి పీవో పి.వెంకటనారాయణ, ఎగ్జామినర్ అఫ్ ఎకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రధాన సెంటర్లలో టాయిలెట్స్ నిర్మించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని 35 గ్రామాల నుంచి మహిళలు ఏదో ఒక పని మీద పట్టణానికి వస్తున్నారని, కానీ వారికి మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ప్రధాన సెంటర్లలో మరుగుదొడ్లు నిర్మించాలని తక్షణమే ప్రధాన సెంటర్లలో మరుగుదొడ్లు నిర్మించాలని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో కనీసం బస్టాండ్ సౌకర్యం లేక ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో గంపలగూడెం పట్టణానికి చెందిన కుంద కోటేశ్వరరావు బస్టాండ్ నిర్మాణానికి తన సొంత నిధులతో ముందుకు వచ్చి నిర్మాణం చేపట్టారు. కానీ దీనికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటూ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని 35 గ్రామాల నుంచి మహిళలు ఏదో ఒక పని మీద వస్తున్నారని, కానీ వారికి మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున బస్టాండ్‌తో పాటు పట్టణంలోని ప్రధాన సెంటర్లలో మరుగుదొడ్లు నిర్మించాలని నాగుల్‌మీరా మంగళవారం డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన

విశాలాంధ్ర, కూచిపూడి : ప్రతి గ్రామాన్ని పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దానికి అందరూ సహకరించాలని ఎంపీడీవో దయాలసుహాసిని సూచించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయ సభా మందిరంలో మంగళవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు, గ్రేడ్‌వన్, గ్రేడ్ ఫైవ్ కార్యదర్శులకు గ్రామపంచాయతీ ప్రణాళికల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను అందరు అమలుపరిచి జిల్లాలో ఆదర్శవంతమైన మండలంగా మొవ్వను నిలపాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామాన్ని ఆరోగ్యవంతమైన గ్రామంగా, బాలల స్నేహపూర్వక పంచాయతీగా, తాగునీరు సమృద్ధిగా గల గ్రామంగా, పచ్చదనం, పరిశుభ్రత గల గ్రామపంచాయతీగా, సామాజిక న్యాయం మరియు భద్రత కలిగిన గ్రామంగా, స్వయం సమృద్ధి మరియు మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామపంచాయతీగా, మహిళా స్నేహ పూర్వక పంచాయతీగా, సుపరిపాలనకలిగిన గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుకోవటానికి సమన్వయంతో కృషి సల్పాల్సిన ఆవశ్యకతఉందని ఆమె సూచించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుహాసిని తో పాటు ఏవో నూతలపాటి శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ వి ప్రభుకుమార్ పాల్గొని పలు సూచనలు ఇచ్చారు.

మొవ్వ మండలంలో 40 టన్నుల యూరియా పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలోని మూడు ప్రైవేట్ డీలర్ల వద్ద మంగళవారం 40 టన్నుల యూరియా వ్యవసాయ అధికారులు వ్యవసాయ సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయించినట్లు మండల వ్యవసాయ అధికారి బి సురేష్ బాబు నాయక్ తెలిపారు. నిడుమోలులో 20 టన్నులు, కోసూరులో 15 టన్నులు, కూచిపూడిలో ఐదు టన్నులు పంపిణీ జరిగినట్లు వివరించారు. బుధవారం అయ్యంకి, మొవ్వ, మొవ్వపాలెం, కోసూరు, కాజ పిఎసిఎస్ (సొసైటీలు) ల 70 టన్నుల యూరియాను పంపిణీ చేయిస్తామని అలాగే ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న లేదా వచ్చే యూరియాను కూడా పంపిణీ చేయిస్తామని వివరించారు.

మహేశ్వరపురంలో దంత వైద్య శిబిరం: చీకుర్తి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మహేశ్వరపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ సుధా, నాగేశ్వరరావు సిద్దార్థ దంత వైద్య కళాశాల మరియు హాస్పటల్ సౌజన్యంతో దంత సమస్యలు ఉన్న వ్యక్తులను పరీక్షించి అవసరమైన వారికి చికిత్సలు చేసి ఉచిత మందులు మంగళవారం అందించటం జరిగిందని టిడిపి సీనియర్ నేత చీకుర్తి మోజేష్, ఆ గ్రామ సర్పంచ్ జువ్వనపూడి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రభాత్ (హెచ్ఓడి), డాక్టర్ ఏ.ఆర్. మౌనిక, డాక్టర్ బి. భార్గవినాయక్, డాక్టర్ ఏ. హేమ, డాక్టర్ రుబీనాఇరాం, డాక్టర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: నేటి సమాజంలో గర్భస్థ లింగ నిర్ధారణ కేసులు పెరిగిపోయాయని అవి చట్టరీత్యా నేరమని ఎం పి హెచ్ ఎ డి. వెంకట లక్ష్మి అన్నారు. మంగళవారం వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కిశోరి బాలికలు వస్త్రధారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని మాత్రియ తండా ఎ కొండూరు తండా పంచాయతీల పరిధి, గోపాలపురం గ్రామ పంచాయతీలకు భవన నిర్మాణాల నిమిత్తం ఆయా గ్రామాల్లో స్థలాలను పరిశీలించారు. పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మణరావు అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ పంచాయతీలకు అనుకూలమైన స్థలాలను మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ భవనాలు లేని చోట్ల ప్రభుత్వ స్థలాలను సేకరించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భారోతు పీక్లా నాయక్ ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

అమీనాపురంలో రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: అమీనాపురంలో యూరియా పంపిణీ నిమిత్తం రైతులకు టోకెన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ నేడు పది టన్నుల దిగుమతి అయిందని దానిని అర్హులైన రైతులను గుర్తించి పంపిణీ చేస్తున్నామని, యూరియా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని సహకార కేంద్రాలకు యూరియా దిగుమతి అయిందని తెలిపారు.

శ్రీరామమూర్తి త్యాగభావం స్ఫూర్తిదాయకం

కిడ్నీదాత శ్రీరామ మూర్తిని సత్కరించిన దేవరపల్లి సురేష్

విశాలాంధ్ర- చల్లపల్లి : 78 సంవత్సరాల వయసులో తన కుమారైకు కిడ్నీ దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చిన రిటైర్డ్ టీచర్ పిఆర్టియు మాజీ రాష్ట్ర నేత అదవి శ్రీరామ మూర్తి పలువురికి స్ఫూర్తిగా నిలిచారని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు.పెదప్రోలుకు చెందిన శ్రీరామమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తనకుమారైకు రెండు కిడ్నీలు విఫలం అయి కిడ్నీ మార్పిడి చేయాల్సి రావడంతో ఆమెకు తన కిడ్నీని దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చారు.మంగళవారం సురేష్ బాబు పెదప్రోలు లోని శ్రీరామమూర్తి నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఆయనను శాలువా,పూలదండతో సత్కరించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో తరిగిపోతున్న మానవ,కుటుంబాల సంబంధాలను మెరుగు పరిచేలా తన ఆరోగ్యం,వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా కిడ్నీ దానం చేసిన శ్రీరామమూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.భార్య మరణించటంతో పాటు పలు ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ తన ప్రాణాన్నీ లెక్కచేయకుండా ధైర్యంగా కుమారైకు కిడ్నీని దానం చేసిన శ్రీరామమూర్తి త్యాగానికి ప్రతిరూపంగా నిలిచారన్నారు. చిన్నపాటి సమస్యలకే కృంగిపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి యువత శ్రీరామమూర్తి మనోధైర్యం,త్యాగాన్ని ఆదర్శంగా మెరుగైన జీవన విధానాన్ని సాగించాలన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం పట్ల అవగాహన పెంచుకొని, అవయవదానం కొరకు చొరవ చూపి మానవ, సామాజిక కుటుంబ సంబంధాలు బలపడేలా ప్రయత్నించాలని సురేష్ బాబు కోరారు.

'ఔట్ రీచ్'తో యూరియా లభ్యతపై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : యూరియా సరఫరా, పంపిణీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామాల్లో రైతులకు ఔట్‌రీచ్ కార్యక్రమం ద్వారా యూరియా సరఫరా పై ఆందోళన వద్దని, నిరంతరం సరఫరా జరుగుతుందని అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు నాయకత్వం వహించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఏపి ఏఐఎంఎస్ యాప్ లో లాగిన్ అయి ప్రతి గంటకు నివేదిక పంపించాలని కలెక్టర్ డికే బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి యూరియా సరఫరా, లభ్యతపై రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు స్వాతి, జి. బాలసుబ్రహ్మణ్యం, బిఎస్. హేల షారోన్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డిసిఓ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

మానవతా కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర, కూచిపూడి : కూచిపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయానికి మంగళవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, కొండవీటి అమరబాలేశ్వరరావు దంపతులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కృష్ణాజిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర కన్వీనర్ మారుబోయినకోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పసుమర్తి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తాళ్లూరి మోహన్ కుమార్, డైరెక్టర్లు రాష్ట్రపతి అవార్డు గ్రహీత కళారత్న నాట్యాచార్యడాక్టర్ వేదాంతం రాధేశ్యాం, పాగోలు రమేష్ బాబు, కంచర్ల మంత్రయ్య, కాటూరి శ్రీకాంత్,మొవ్వ మండల వైసీపీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, కూచిపూడి గ్రామ తెలుగు దేశం అధ్యక్షులు వెంపటి గోపాలకృష్ణ, కో చైర్మన్ తాతా వెంకట స్వామి, సెక్రెటరీ మాతంగి కిశోర్, తదితరులు ఉన్నారు.

రేపు సామాజిక తనిఖీ మండల మహాసభ

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో 2025 ఆగస్టు 26వ తేదీ నుంచి అదే ఏడాది సెప్టెంబరు 10వ తేదీ వరు జరిగిన నరేగా అభివృద్ధి పనులపై ఈనెల 11వ తేదీన సామాజిక తనిఖీ మండల మహాసభ నిర్వహించనున్నట్లు నరేగా ఏపీవో ఆనందరావు తెలిపారు. ఉదయం 10గంటలకు స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో ఈ సభ ఆరంభమవుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పెదకాకాని : దూదేకుల కాలనీలో ఉన్న కమ్యూనిటీ స్థలం(5 సెంట్లు) గురించి 30యేళ్లుగా జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించాలని దూదేకులు, ఎస్సీ మాల సోదరులు ఎన్నికల ప్రచారంలో ఉన్న కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ జటిలమైన సమస్యను ఎన్నికలు అయిపోయిన తర్వాత పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఎన్నికలు అయిపోయిన తర్వాత వెంటనే ఇరువర్గాలను సమన్వయపరచి వారి మనోభావాలు దెబ్బతినకుండా వారి అభీష్టం మేరకు సమస్యను ఒక్క వర్గం వారికీ కమ్యూనిటీ స్థలం(5 సెంట్లు దూదేకుల సోదరులకు) ఇచ్చే విధంగా. మరొక్క వర్గం(ఎస్సీ మాల సోదరాలకు) వారి అభీష్టం మేరకు వారి కాలనీ అనుకోని ఉన్న 5 సెంట్లు స్థలమును కొనుగోలు చేసి వారి కుల పెద్దల పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించే విధంగా సహకరించిన ఇరువర్గాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వారు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం గాని జటిలమైన సమస్యను మా ఇరువర్గాల ప్రజలు కూర్చోబెట్టి మనోభావాలు దెబ్బతినకుండా సమస్యను పరిష్కరించి ఆర్థికపరమైన వనరులను, సహాయ సహకారాలు అందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని గ్రామ టీడీపీ నాయకులు, దూదేకుల కాలనీ, సంకూరి వారి పేట కాలనీ, పుష్పరాజు కాలనీ నాయకులు పాల్గొన్నారు.

ఈమనిలో ఎల్వోసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని ఈమని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తులసి బాజికి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యులకు చెక్కు అందజేశారు. కూటమి నాయకులు కాసరనేని కృష్ణ, యడ్ల సాయికృష్ణ, పాలడుగు నాగేశ్వరరావు, కోటిపల్లి నర్సింహారావు తదితరులు ఉన్నారు. ఎల్వోసీ రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు తులసి బాజి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు సమస్యలపై వైసీపీ వినతి

విశాలాంధ్ర-తెనాలి : రైతు సమస్యలపై వైసిపి చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమం మంగళవారం ఉద్రిక్తంగా సాగింది. పార్టీనేతలు, కార్యకర్తలు ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వస్తుండగా పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. వినతి పత్రం ఇచ్చేందుకు పరిమితంగా లోనికి వెళ్ళే విధంగా ఏర్పాట్లు చేసిన బారికేడ్లు, పోలీసులను కార్యకర్తలు నెట్టుకుంటూ వెళ్లిపోయారు. తోపులాటతో కొందరు కార్యకర్తలు కిందపడిపోయారు. ఎరువుల కొరత, రైతుల సమస్యలపై పార్టీ నేతలు అన్నాబత్తుని శివకుమార్, మురుగుడు హనుమంతరావు, లక్ష్మీపార్వతి తదితరులు ఎడ్లబండిపై ర్యాలీగా వెళ్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమా టికెట్లు కొంటేనే యూరియా ఇస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని మండిపడ్డారు. తెనాలిలో జరిగిన రైతు పోరులో ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. అన్నదాతపోరు కార్యక్రమంలో పాల్గొన్న యాంకర్ శ్యామల మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన చంద్రగ్రహణం మూడు గంటల్లో వీడినప్పటికీ ఏడాదిన్నర క్రితం రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఇంకా విడిపోలేదని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇంకా మూడేళ్లు ఆ గ్రహణం రాష్ట్రానికి ఉంటుందన్నారు. రైతుల కడుపుకొట్టి కూటమి నేతలు కడుపు నింపుకుంటున్నారని, రైతులను మనిషిగా కూడా ఈ ప్రభుత్వం గుర్తించడంలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పంచాయతీ రోడ్లపై మురుగునీరు

విశాలాంధ్ర-మేడికొండూరు : మేడికొండూరు నుంచి మంగళగిరి పాడు, తురకపాలెం, డోకిపర్రు వెళ్లే ప్రధాన పంచాయతీ రహదారిపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తోంది. అధికారుల అలసత్వంతో మురుగు కాలువల నిర్వహణ లోపం వల్ల కాలువల్లో ప్రవహించాల్సిన మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఫలితంగా సమీప నివాస గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. పంచాయతీ రోడ్డుపై మురుగునీరు ప్రవహించే సమీప ప్రాంతంలో ప్రైవేటు ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులకు విష జ్వరాల ప్రబలే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొద్దిపాటి వర్షానికి సైతం కాలువలను తలపించే విధంగా ఈ రోడ్డు పరిస్థితి ఉండటంతో పై గ్రామాలకు వెళ్లే వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా మేడికొండూరు పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేసి మురుగునీటిని కాలువల్లో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన శంకర్రావు మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ర్యాలీలు నిర్వహించి, ఐదు ప్రధాన డిమాండ్లపై మెమోరాండాలు సమర్పించాలని నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, చట్టసభలు-స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, కులగణన పూర్తి, బీసీ సబ్ ప్లాన్ రూపకల్పన, అమరావతిలో జ్యోతిబాపూలే-సావిత్రిబాయి పూలే స్మృతివనం నిర్మాణం ప్రధాన డిమాండ్లని తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, బి.అనిల్, ఎం.శ్రీనివాసరావు, ఏ.శివ రాఘవయ్య, బి.వెంకటేశ్వరరావు, ఏ.పిన్నారావు, వి.నాగేశ్వరరావు, వి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బత్తుల హరిదాసుకు అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం పట్టణంలోని ఎమ్మెస్ఎస్ భవన్ టీడీపీ కార్యాలయంలో పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హరిదాసుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తుల హరిదాసు అనుభవం, నిబద్ధత, ప్రజాసేవా భావం ఈ నియామకానికి దోహదపడింది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆయన కృషి చేస్తారని మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పనితీరు ఉన్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యరావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్, కట్టెపోగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆధ్వర్యంలో వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. స్మార్ట్ కార్డులు పంపిణీ, అన్నదాత సుఖీభవ కార్డులు, కౌలు రైతు కార్డులు, సుమోటోగా ఇవ్వవలసిన కుల, ఆదాయ తదితర సర్టిఫికెట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న అంశాలన్నిటిపై వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక కొత్తపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం పెదనందిపాడు గ్రామానికి చెందిన కమ్మ సాంబశివరావు, అమరేశ్వరి కుమార్తె, అల్లుడు రూపశ్రీ, సాయికుమార్‌లు మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొని దాతలను అభినందించారు.

రూ.5 లక్షల ఎల్‌ఓసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : అనారోగ్యంతో బాధపడుతున్న నవులూరు గ్రామానికి చెందిన కొత్తమాసు మౌనికకు మంత్రి లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌ఓసీ) మంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎల్‌ఓసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, కొత్త శ్రీనివాసరావు తదితరులు భాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేసిన వారిలో ఉన్నారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : గంగానమ్మపేటలోని ఆరోగ్యకేంద్రంలో ప్రతినెల 9వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వచ్చని వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెలిపారు. రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న గర్భిణీలకు రక్తహీనత నివారించుటకు తీసుకోవలసిన పదార్థాలను గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు జరిగే విధంగా అందరూ మానసికంగా నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఝాన్సీ పాల్గొన్నారు.

242 మందికి కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కాకుమాను: మండల పరిధిలోని కొమ్మూరు గ్రామంలోని మందరసా నందు ఖుద్దూస్ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 242 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 84 మందికి శుక్లాల సమస్య, 40 మందికి కంటిపొరల సమస్య, 28 మందికి కళ్ళజోళ్ళు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఖుద్దూస్ ఫౌండేషన్ అధినేత ఖుద్దూస్, హాస్పటల్ సిబ్బంది సతీష్, శ్రీనివాసరావు, భాషా, జాన్ సైదా, బుడే, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తుళ్లూరు : రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆరోపిస్తూ రాజధాని అమరావతి పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం తుళ్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని, రాష్ట్రంలోని ఇతర పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగా రాజధాని కార్మికులకు కూడా రూ.21 వేలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 12న 'చలో తుళ్లూరు' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళ వారం పంపిణీ చేశారు. 4వ వార్డుకు చెందిన బొమ్మిరెడ్డి అప్పిరెడ్డికి రూ.72,480లు, 16వ వార్డుకు చెందిన గుండు వెంకటరమ దేవి(గుండు కనకదుర్గ మృత్యుంజయ కృష్ణ) రూ.80,132లు, 20వ వార్డుకు చెందిన మానుపాటి వెంకటేశ్వర్లుకు రూ.40,350లు, 22వ వార్డుకు చెందిన ఎం.సీతకు రూ.25 వేలు చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, మేకా పుల్లారెడ్డి, మండవ గోపాలరావు, అద్దంకి మురళి, ఇట్టా భాస్కర్, దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, గాదె సాంబశివరావు, పువ్వుల హనుమంతు, బక్కా లావణ్య, గాజుల కృష్ణ, తాడిబోయిన భాస్కర్, గోపి, ఎస్‌కే శ్రీనివాసరావు, పుల్లెపు భాస్కరరావు, షేక్ బుడే, షేక్ అక్బర్, ఎస్‌కే సైదా, దొడ్డపాటి వెంకటేశ్వరరావు, షేక్ పర్వీన్ పాల్గొన్నారు.

ఎన్ని ఇబ్బందులు పెట్టినా రైతు సమస్యలపై పోరాటం: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మంగళవారం వైసీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి అనుమతులు లేవని, ఆ కార్యక్రమానికి వెళ్లకూడదంటూ ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. రైతు సమస్యలపై వినతిపత్రం అందజేయడానికి వెళ్తుంటే కూటమి ప్రభుత్వం ఇలా హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వారు అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రం రావణకష్టం అయ్యిందన్నారు. రైతులు ఎరువుల కోసం ఎండలో పడికాపులు కాస్తున్నారన్నారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లేందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి వెళ్లకుండా ఆపడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతమంది ఎన్ని ఇబ్బందులు పెట్టిన రైతులు, ప్రజలు పడుతున్న సమస్యలపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరి పేట: మండలంలోని పసుమర్రు మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ పసుమర్రులో మంగళవారం ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న డి.పద్మావతి, పఠాన్ ఖాదర్ మస్తాన్‌లకు అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం యడవల్లి హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దే హరిబాబు హాజరయ్యారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార ఫుడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. క్యాబ్ రూట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహారెడ్డి పంపిణీ చేశారు. క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి ఫౌండేషన్ వారు పోషకాహార ఫుడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్లు సురేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-దుర్గి: గురజాల ఆర్డీఓ వి.మురళీకృష్ణ మంగళవారం దుర్గి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో డైలీ జనరల్ విజిట్‌లో భాగంగా దుర్గి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో సుమోటో క్యాస్ట్‌లో వెరిఫికేషన్, 339 అన్నదాత సుఖీభవ పెండింగ్ సమస్యలపై తహశీల్దార్, వీఆర్వోలు, ఆఫీసు సిబ్బందితో ఆర్డీఓ చర్చించి త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరు ధర్నా దృష్ట్యా గురజాల డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటలు వరకు పోలీసు యాక్ట్ అమలులో ఉందని చెప్పారు. దుర్గి, అడిగోప్పల గ్రామాల్లో ఎస్సీలకు ప్రభుత్వం ఇచ్చిన సాగు భూములు ఇతరుల పేర్లపై ఆన్‌లైన్‌లో మార్పు చేశారని ఆయన దృష్టికి తెచ్చారు. వాటిని స్టడీ చేయాలని తహశీల్దార్ కరుణ కుమార్‌ను ఆర్డీఓ సూచించారు. ముందుగా ఆయన కలెక్టర్ అరుణ బాబు ఆదేశాలు మేరకు పోలేపల్లి వెళ్ళారు.

కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే జగన్ కుట్రలు: మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: యూరియా కొరత కేవలం వైకాపా కుట్ర మాత్రమే అని మాజీ ఎమ్మెల్యే, జేడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మండిపడ్డారు. వైసీపీ పాలనలో కన్నా మెరుగ్గా యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినా కేవలం కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో విషప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పట్టుకుని వినుకొండలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు మొసలికన్నీళ్లతో రాజకీయం చేస్తున్నారన్నారు. ఇకనైనా రైతులు వాస్తవాలు గమనించాలంటూ గణాంకాలతో సహా యూరియా వివరాలు వెల్లడించారు మక్కెన. మంగళవారం టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బొల్లా, వైసీపీ నేతల తీరుపై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25లో 5.30 లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని, 2025-26కి గాను ఇప్పటివరకు 6.73 లక్షల బస్తాలు పల్నాడు జిల్లాలో సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో 75 వేల బస్తాల యూరియా రావడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వైకాపా వాళ్ళు ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకో అర్థం కావడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా శావల్యాపురం మండలానికి 20 టన్నులే ఇచ్చారని మాట్లాడుతున్నారని, కానీ అక్కడికి ఇప్పటివరకు 272 టన్నులు ఇవ్వడం జరిగిందన్నారు. బొల్లా స్వగ్రామం వేల్పూరుకు 2900 బస్తాలు ఇచ్చామన్నారు. రైతుల సంక్షేమం, పథకాలు, రాయితీలపై వైకాపా అయిదేళ్లు, కూటమి 14 నెలల పాలనపై ఎప్పుడూ చర్చకు సిద్ధంగా ఉంటామన్నారు. ఇటీవల చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో ఆగస్ట్ నెలలోనే నాగార్జున సాగర్ డ్యామ్ నిండిందని, అందుకు తగినట్లే ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ సకాలంలో అందుబాటులో ఉంచిందన్నారు. ఈ సమావేశంలో శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, సొసైటీ చైర్మన్ పెసల వెంకటనారాయణ, బొల్లాపల్లి మండలం పార్టీ అధ్యక్షులు హనుమాన్ నాయక్, వినుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాలింగ్ రాజు, గడిపూడి నరేంద్ర పాల్గొన్నారు.

రైతుల పేరుతో రాజకీయాలా: గౌతమ్ రెడ్డి

విశాలాంధ్ర-గురజాల: రైతాంగాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం జరిపితే ప్రభుత్వం కూలడం ఖాయమని వైసీపీ నరసరావుపేట పార్లమెంటరీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. ఇకనైనా తగిన బుద్ధి తెచ్చుకొని రైతన్నలకు సదుపాయాలు కల్పించాలన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు అన్నదాత పోరు కార్యక్రమాన్ని మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో గురజాలలో నిర్వహించారు. డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా ర్యాలీ చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంక్షలు విధించి నాయకులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించారు. కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడులో ప్రత్యేకమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. గురజాల ప్రాంతంలో వినతిపత్రం ఇవ్వాలంటే పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం గేటు వద్ద పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆర్డీఓ కార్యాలయం ఏఓ సుజాతకు మెమోరాండం అందించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), కొమ్మినేని వెంకటేశ్వర్లు(బుజ్జి), కె.అన్నారావు, ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, పోలు పవన్మయి వీరారెడ్డి, కలకండ ఆంధ్రయ్య, వి.అమరారెడ్డి, కొమ్మినేని రవిశంకర్ రావు, బొమ్మిన అల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణానికి మరో 108 వాహనం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణా నికి నూతనంగా మరో 108 అంబులెన్స్ అందుబాటులోకి వచ్చింది. గతంలో ఉన్న 108 అంబులెన్స్ యాక్సిడెంట్ కారణంగా మరమత్తులకు గురి కావడంతో దాని స్థానంలో ప్రభుత్వం మరో అంబులెన్స్‌ను కేటాయించారు. ఈ వాహనాన్ని మంగళవారం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. శ్రీనివాసరావు ప్రారంభించారు. అంబులెన్స్ అందుబాటులోకి రావడానికి సహకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు, అలాగే జిల్లా, రాష్ట్ర వైద్య అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సీపీఐ నాయకుడు తెలనాకులకు సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి: సీపీఐ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ తెలనాకుల సత్యనారాయణను తాజాగా కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. రెండు దశాబ్దాలకు పైబడి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం అందించడం, తాజాగా మజ్జిగ సరఫరా చేయడం, విద్యార్థులకు సాయంత్రం పూట పోషకాహారాన్ని ఇస్తున్న తెలనాకుల సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ఆత్మీయ సత్కారం చేశారు. అధ్యాపక బృందాన్ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసరు(డీఐఈఓ) లీలావతీదేవి, ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, అధ్యాపకులు బొబ్బిలి వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లాలోని తొమ్మిది కళాశాలల్లో ఫిజిక్స్ అధ్యాపకులు పాల్గొన్నారు. వీరందరికీ తొలుత డీఐఈఓ లీలావతీదేవి ఓరియంటేషన్‌కు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించారు. వారానికి ఒకరోజు చొప్పున నాలుగు వారాల పాటు ఫిజిక్స్ అధ్యాపకులకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ బాబు చెప్పారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల ఐసీడీఎస్ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు మహిళల నుంచి దరఖాస్తులు కోరనున్నట్టు సీడీపీఓ తోట కృష్ణవేణి తెలిపారు. మంగళవారం కృష్ణవేణి విలేకరులతో మాట్లాడుతూ తన పరిధిలోని మాచర్ల, దుర్గి, కారంపూడి, రెంటచింతల, వెల్దుర్తి మండలాలకు గాను అంగన్‌వాడీ కార్యకర్తలకు 9, నాయకురాలు 19 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తుకు గడువు ఈ నెల 20తో ముగుస్తుందన్నారు.

UCO BANK (భారత ప్రభుత్వరంగ సంస్థ)
వడ్లమూడి బ్రాంచి, వడ్లమూడి గ్రామం, గుంటూరు-తెనాలి రోడ్డు, గుంటూరు జిల్లా, ఏపీ-522213, ఫోన్ : 08644-258877, 9230502189,
E-mail: vadlam@ucobank.co.in

డిమాండ్ నోటీసు

To, ఋణగ్రహీత: శ్రీ కొండ క్రాంతి, తండ్రి: తిరపతిరావు, ఉండవల్లి సెంటర్, 13-601, తాడేపల్లి, గుంటూరు, ఏ.పి.-522501.
డియర్ సార్/మేడమ్
విషయం: ఋణ ఖాతా నెం.21890610076248 (గోల్డ్ లోన్)
మీ అభ్యర్థన మేరకు యూకో బ్యాంక్, వడ్లమూడి శాఖ వారు రూ.98,500/-(అక్షరాల తొంభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు) బంగారమునకు ఋణంగా మంజూరు చేసియున్నారు. ఆ ఋణం ది.05-04-2024న 12 (పన్నెండు) నెలల కాలానికి మంజూరు చేయబడినది మరియు మీరు ఋణ దరఖాస్తు పత్రాలు/ఒప్పందంలో/ పేర్కొన్న విపరబాత్మక వివరాల ప్రకారం మీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టియున్నారు. ప్రస్తుత తేది నాటికి, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన గడువు ముగిసిన తేది నుండి (గడువు ముగిసిన మొత్తం) 30-06-2025 వరకు వడ్డీతో సహా రూ.1,09,023/- (అక్షరాల ఒక లక్ష తొమ్మిది వేల ఇరవై మూడు రూపాయలు). ఈ డిమాండ్ నోటీసు అందిన ఏడు రోజులలోగా పైన పేర్కొన్న మొత్తాన్ని ఇతర ఖర్చులు మరియు వడ్డీతో సహా తిరిగి చెల్లించుటలో విఫలమైతే, దిగువ సంతకందారుడు బకాయి మొత్తాన్ని తిరిగి రాబట్టుకొనుటకు గానూ పైన పేర్కొన్న బంగారు ఆభరణాలు/నగలు/నాణేలను వేలం వేయుదురు.
దయచేసి ఈ విషయాన్ని అత్యవసరమైనదిగా భావించగలరు. చట్టంలోని వర్తించే నిబంధనల ప్రకారం దాని బకాయిలను వసూలు చేయడానికి అవసరమని భావించే ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించడానికి బ్యాంక్ హక్కులకు భంగం కలిగించకుండా ఈ డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.
తేది : 09-09-2025, స్థలం : వడ్లమూడి సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, వడ్లమూడి బ్రాంచి.

CHANGE OF SURNAME

I, SHAIK MUMTAJ BEGUM (Old Name), W/o. SHAIK MEERA MOHIDDIN, Resident of Door No:14-5-28/A, Vijayalakshmi Puram, Bapatla, Bapatla District - 522101, Andhra Pradesh. I have changed my surname as MOHAMMAD MUMTAJ BEGUM (New Name) W/o. SHAIK MEERA MOHIDDIN. Hereafter my surname is known as MOHAMMAD MUMTAJ BEGUM (New Name) W/o. SHAIK MEERA MOHIDDIN.

CHANGE OF SURNAME

I, MANJUSHA VATTYAM (Old Name), W/o. VATTYAM PRAVEEN, Resident of Door No: 31-8-746, 8/2nd Line, Arundelpet, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my surname as INUGANTI MANJUSHA (New Name) W/o. VATTYAM PRAVEEN. Hereafter my surname is known as INUGANTI MANJUSHA (New Name) W/o. VATTYAM PRAVEEN.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ. నెం : 953/15 ఇన్
O.S. NO : 23/2010
సూరే మణికాంత్ ...పిటీషనరు/వాది
వర్సెస్,
సూరే శ్రీనివాసరావు వగైరా ... రెస్పాండెంట్లు
R-1 : సూరే శ్రీనివాసరావు, తండ్రి మస్తానయ్య, UGHBR నగర్, R&B బంగ్లా వద్ద, మంగళగిరి, గుంటూరు జిల్లా.
పై నెంబరు పిటీషనరు పార్టిషన్ దావా వేసి, ఫైనల్ డిక్రీ కొరకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు R-1 నోటీసు నిమిత్తం ది. 18-9-2025కి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన R-1 స్వయంగా లేదా తన అడ్వకేట్ ద్వారా, పై వారి కోర్టులో ఉదయం 10:30 గంటల నుండి హాజరై తన ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల అతని పరోక్షమందు కేసు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా : 18-09-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
యతిరాజు వెంకటేశ్వర్లు, అడ్వకేట్
గురజాల - 522415
సెల్ నెం : 7981373694

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE IV ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : GUNTUR
OS No: 102/ 2023
Between :
N.Prasanthi, Pro.of SS Life Care Pharma ... Plaintif
And
Penumalli Prameela & Others ... Defendants
To. D-4: P.Subbi Rami Reddy, S/o. P.S.R Reddy, R/o SP's River View Apartments, 5th Floor, backside of Municipal Hospital, Tadepalli Village & Mandal, Guntur District, A.P., - 522 501
పై నెంబరు దావాను వాది, తనకు రావాల్సిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది. 19-09-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం. 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 19-09-2025
గొరికపూడి అంకమ్మరావు, మంజూర్ అహ్మద్ షేక్
వాది తరపు అడ్వకేట్స్,
4/19 బ్రాడీపేట, గుంటూరు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి,
విజయవాడ, ఎ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/ కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినది.

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)** లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం" ద్వారా **ది.26-09-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, **రిజర్వుధర, ధరావత్తు మొత్తము** ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 26-09-2025 ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు

1. ఋణగ్రహీత(లు): 1(ఎ) మెస్సర్స్ గోపికృష్ణ కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ శ్రీ లక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్, పాత బిజిటిఐ ఆయిల్ మిల్, ఎన్‌హెచ్-5, బైపాస్ రోడ్డు, గుంటూరు, ఎ.పి. **1(బి) శ్రీ బండ్ల గోపి, తండ్రి : బి. నరసింహారావు(యజమాని)**, డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, 5వ లైను, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్-522034, **సహ-ఋణగ్రహీ/హామీదారు: 2(ఎ). శ్రీ పెండ్లి శ్రీనివాసరావు(హామీదారు), తండ్రి : రాములు,** ఫ్లాట్ నెం.402, మయూరి హోమ్స్, బియస్‌యన్‌యల్ ఆఫీస్ ప్రక్కన, రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

బకాయి మొత్తం: ది.31-03-2025 నాటికి రూ.3,88,43,451.23 (అక్షరాల మూడు కోట్ల యనభై ఎనిమిది లక్షల నలభై మూడు వేల నాలుగు వందల యాభై ఒక్క రూపాయలు మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: (శ్రీ బండ్ల గోపికి అనుకూలంగా శ్రీ బండ్ల నరసింహారావు అమలు చేసిన ది.15-07-2014 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ దస్తావేజు నెం.5804/2014 ప్రకారం) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, గోరంట్ల గ్రామము పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామము,ఆర్.ఎస్. నెం.31 గుంటూరు తహసిల్దార్ జారీచేసిన ఎండార్స్‌మెంట్ తేది : 05-11-2016 నాటి ఫైల్ ఆర్.సి.నెం.1080/2016 యఫ్‌యమ్‌బి ప్రకారం కొలవబడిన భూమి, ఎ.పి., గుంటూరు, గుంటూరు జిల్లా, రాజ్ కమల్ అపార్ట్‌మెంట్ ఎదురు, సరస్వతి విద్యాలయం రోడ్డు, సమీప డి.నెం.6-202/3, గోరంట్ల గ్రామము ఆర్.ఎస్. నెం.31-సి నందు **శ్రీ బండ్ల గోపికి** చెందిన 879.66 చ॥గ॥లు విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** సరస్వతి విద్యాలయం యొక్క ఆస్తి, **పడమర** : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : బండ్ల సురేష్ బాబుకు చెందిన ఆస్థి, **దక్షిణం** : బండ్ల నరసింహారావుకు చెందిన ఆస్తి. **అక్షాంశ-రేఖాంశములు: 16.344190, 80.437100**

రిజర్వు ధర: రూ.1,41,31,845/- ధరావత్తు: రూ.14,13,185/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,41,320/-

గుంటూరు, జెసిజె కోర్టు వారి ది.06-07-2023 నాటి నోటిఫికేషన్ ఓ.ఎస్ నెం.208/20 లోని ఐఎ నెం.103/23 ఈ ఆస్థి నిషేదిత జాబితాలో కలదు.

2. ఋణగ్రహీత(లు): 1(ఎ) మెస్సర్స్ శ్రీ లక్ష్మి నరసింహా కాటన్ ట్రేడర్స్, డి.నెం.19-9-176, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఎ.పి.-522017, **1(బి) శ్రీ బండ్ల నరసింహారావు, తండ్రి : కృష్ణమూర్తి (యజమాని)**, డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, 5వ లైను, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్-522034, **సహ-ఋణగ్రహీ/హామీదారు: 2(ఎ). శ్రీమతి బండ్ల ధనలక్ష్మి, భర్త: నరసింహారావు(మరణించిన హామీదారు) తరుపున చట్టబద్ధమైన వారసులు, 2(బి). శ్రీ బండ్ల వెంకటేష్, తండ్రి : నరసింహారావు,** డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, 5వ లైను, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్-522034, **2(సి). శ్రీ బండ్ల సురేష్, తండ్రి : నరసింహారావు,** డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, 5వ లైను, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్-522034, **2(డి). శ్రీ బండ్ల గోపి, తండ్రి : నరసింహారావు,** డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, 5వ లైను, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్-522034,

బకాయి మొత్తం: ది.31-03-2025 నాటికి రూ.5,23,80,668.76 (అక్షరాల ఐదు కోట్ల ఇరవై మూడు లక్షల యనభై వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: 1. (శ్రీ బండ్ల వెంకటేష్‌కు అనుకూలంగా శ్రీ బండ్ల నరసింహారావు అమలు చేసిన ది.15-07-2014 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ దస్తావేజు నెం.5803/2014 ప్రకారం) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, గోరంట్ల గ్రామము పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామము,ఆర్.ఎస్. నెం.31 గుంటూరు తహసిల్దార్ జారీచేసిన ఎండార్స్‌మెంట్ తేది : 05-11-2016 నాటి ఫైల్ ఆర్.సి.నెం.1080/2016 యఫ్‌యమ్‌బి ప్రకారం కొలవబడిన భూమి, ఎ.పి., గుంటూరు, గుంటూరు జిల్లా, రాజ్ కమల్ అపార్ట్‌మెంట్ ఎదురు, సరస్వతి విద్యాలయం రోడ్డు, సమీప డి.నెం.6-202/3, గోరంట్ల గ్రామము ఆర్.ఎస్. నెం.31-సి నందు **శ్రీ బండ్ల వెంకటేష్, తండ్రి: నరసింహారావుకు** చెందిన 844.36 చ॥గ॥లు విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు, **పడమర** : బండ్ల నరసింహారావుకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : గుడి ట్రస్ట్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం** : బండ్ల సురేష్ బాబుకు చెందిన ఆస్తి. **అక్షాంశ-రేఖాంశములు: 16.344190, 80.437100.**

రిజర్వు ధర: రూ.1,35,64,598/- ధరావత్తు: రూ.13,56,460/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,35,646/-

2. (ది.04-11-2004 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.14702/2004 ప్రకారం) గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణ నగర్ 5వ లైను,హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన, కొత్త డోర్ నెం.130-5-177, ప్లాట్ నెం.26, గోరంట్ల డి.నెం.64/3 నందలి 312.00 చ॥గ॥ల విస్తీర్ణములోని **శ్రీ బండ్ల ధనలక్ష్మి, భర్త: నరసింహారావు** పేరుతో గల స్టిల్ట్, గ్రౌండ్ ప్లస్ 3 పై అంతస్తులు గల నివాస భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.27, **పడమర** : ప్లాట్ నెం.22ఎ, **ఉత్తరం** : 30అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.49. **అక్షాంశ-రేఖాంశములు: 16.336269, 80.439086.**

రిజర్వు ధర: రూ.3,00,01,388/- ధరావత్తు: రూ.30,00,139/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.3,00,015/-

గుంటూరు, జెసిజె కోర్టు వారి ది.06-07-2023 నాటి నోటిఫికేషన్ ఓ.ఎస్ నెం.208/23 లోని ఐఎ నెం.103/23 ఆస్థి-1 నిషేదిత జాబితాలో కలదు.
గుంటూరు, జెసిజె కోర్టు వారి ది.06-07-2023 నాటి నోటిఫికేషన్ ఓ.ఎస్ నెం.209/23 లోని ఐఎ నెం.102/23 ఆస్థి-2 నిషేదిత జాబితాలో కలదు.

3. ఋణగ్రహీత(లు): 1(ఎ) మెస్సర్స్ సురేష్ కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ మెస్సర్స్ శ్రీ అఖిల్ కాటన్ ట్రేడర్స్, ప్లాట్ నెం.బి-3, అమరావతి రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుంటూరు, ఎ.పి., **1(బి) శ్రీ బండ్ల సురేష్ బాబు తండ్రి: బండ్ల నరసింహారావు (యజమాని)**, డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన,5వ లైను, అన్నపూర్ణనగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఎ.పి.-522034, **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2(ఎ) శ్రీ బండ్ల నరసింహారావు, తండ్రి : కృష్ణమూర్తి(హామీదారు)**, డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన,5వ లైను, అన్నపూర్ణనగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఎ.పి.-522034.

బకాయి మొత్తం: ది.31-03-2025 నాటికి రూ.5,30,76,196.88 (అక్షరాల ఐదు కోట్ల ముప్పై లక్షల డెబ్బైఆరు వేల నూట తొంభై ఆరు రూపాయలు మరియు పైసలు యనభై ఎనిమిది మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: 1. (శ్రీ బండ్ల సురేష్ బాబుకు అనుకూలంగా శ్రీ బండ్ల నరసింహారావు అమలు చేసిన ది.15-07-2014 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ దస్తావేజు నెం.5805/2014 ప్రకారం) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, గోరంట్ల గ్రామము పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామము,ఆర్.ఎస్. నెం.31 గుంటూరు తహసిల్దార్ జారీచేసిన ఎండార్స్‌మెంట్ తేది : 05-11-2016 నాటి ఫైల్ ఆర్.సి.నెం.1080/2016 యఫ్‌యమ్‌బి ప్రకారం కొలవబడిన భూమి, ఎ.పి., గుంటూరు, గుంటూరు జిల్లా, రాజ్ కమల్ అపార్ట్‌మెంట్ ఎదురు, సరస్వతి విద్యాలయం రోడ్డు, సమీప డి.నెం.6-202/3, గోరంట్ల గ్రామము ఆర్.ఎస్. నెం.31-సి నందు **శ్రీ బండ్ల సురేష్‌కు** చెందిన 879.66 చ॥గ॥లు విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** సరస్వతి విద్యాలయం యొక్క ప్రహరీ గోడ, **పడమర** : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : బండ్ల వెంకటేష్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం** : బండ్ల గోపికి చెందిన ఆస్తి. **అక్షాంశ-రేఖాంశములు: 16.344190, 80.437100.**

రిజర్వు ధర: రూ.1,41,31,845/- ధరావత్తు: రూ.14,13,185/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,41,320/-

గుంటూరు, జెసిజె కోర్టు వారి ది.06-07-2023 నాటి నోటిఫికేషన్ ఓ.ఎస్ నెం.208/23 లోని ఐఎ నెం.103/23 ఆస్థి నిషేదిత జాబితాలో కలదు.

4. ఋణగ్రహీత(లు): 1(ఎ) మెస్సర్స్ విజయలక్ష్మి కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ మెస్సర్స్ ఓంకార్‌నాథ్ కాటన్ జిన్నింగ్ మిల్, కేరాఫ్ రాయపాటి వీరయ్య జిన్నింగ్ మిల్, నగరాలు దగ్గర, అమరావతి రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, **1(బి) శ్రీ రాపు రామయ్య(యజమాని), తండ్రి: నరసాంహారావు,** డి.నెం.7-142, మెయిన్ రోడ్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034, **సహ-ఋణగ్రహీత/హామీదారు: 3) శ్రీ బండ్ల వెంకటేష్(హామీదారు), తండ్రి : బండ్ల నరసింహారావు,**డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన,5వ లైను, అన్నపూర్ణనగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఎ.పి.-522034.

బకాయి మొత్తం: ది.31-03-2025 నాటికి రూ.2,98,61,650.16 (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల యాభై రూపాయలు మరియు పైసలు పదహారు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: 1. (శ్రీ బండ్ల వెంకటేష్‌కు అనుకూలంగా శ్రీ బండ్ల నరసింహారావు అమలు చేసిన ది.15-07-2014 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ దస్తావేజు నెం.5806/2014 ప్రకారం) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, గోరంట్ల గ్రామము పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామము,ఆర్.ఎస్. నెం.31 గుంటూరు తహసిల్దార్ జారీచేసిన ఎండార్స్‌మెంట్ తేది : 05-11-2016 నాటి ఫైల్ ఆర్.సి.నెం.1080/2016 యఫ్‌యమ్‌బి ప్రకారం కొలవబడిన భూమి, ఎ.పి., గుంటూరు, గుంటూరు జిల్లా, రాజ్ కమల్ అపార్ట్‌మెంట్ ఎదురు, సరస్వతి విద్యాలయం రోడ్డు, సమీప డి.నెం.6-202/3, గోరంట్ల గ్రామము ఆర్.ఎస్. నెం.31-సి నందు **శ్రీ బండ్ల వెంకటేష్‌కు** చెందిన 874.83 చ॥గ॥లు విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి.

దీనికి హద్దులు : తూర్పు: సరస్వతి విద్యాలయం యొక్క ఆస్తి, **పడమర** : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : గుడి ట్రస్ట్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం** : బండ్ల సురేష్ బాబుకు చెందిన ఆస్తి. **అక్షాంశ-రేఖాంశములు: 16.344190, 80.437100.**

రిజర్వు ధర: రూ.1,40,54,198/- ధరావత్తు: రూ.14,05,420/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,40,542/-

గుంటూరు, జెసిజె కోర్టు వారి ది.06-07-2023 నాటి నోటిఫికేషన్ ఓ.ఎస్ నెం.208/23 లోని ఐఎ నెం.103/23 ఆస్థి నిషేదిత జాబితాలో కలదు.

5. ఋణగ్రహీత(లు): 1) మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.54ఎ మరియు బి, ఐడిఎ కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521280, **2) శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్ మరియు హామీదారు), తండ్రి : వెంకటరావు,** డి.నెం.72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456, **3) శ్రీమతి బోజెడ్ల నాగతేజశ్వి (డైరెక్టర్ & హామీదారు), భర్త : అశోక్ కుమార్,** డి.నెం.72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456.

బకాయి మొత్తం: ది.31-12-2024 నాటికి రూ.3,60,46,118.47 పై॥ (అక్షరాల మూడు కోట్ల అరవై లక్షల నలభైఆరు వేల నూటపద్దెనిమిది రూపాయలు మరియు నలభైఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఎ): (ది.27-03-1996 నాటి దస్తావేజు నెం.606/1996 మరియు ది.03-01-2018 నాటి దస్తావేజు నెం.233/2018 ప్రకారం) యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఐడిఎ, కొండపల్లి మునిసిపాలిటీ, ఆర్‌యస్ నెం.45, ప్లాట్ నెం.54-ఎ లోని **మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్‌కు** చెందిన 1392.37 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ భూమికి సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 12 మీ॥ వెడల్పుగల రోడ్, **దక్షిణం** : ప్లాట్ నెం.54-సి, **పడమర** : ప్లాట్ నెం.54-బి, **ఉత్తరం** : 12 మీ॥ వెడల్పుగల రోడ్. **అక్షాంశ-రేఖాంశములు : 16.652509, 80.554367.**

రిజర్వు ధర: రూ.87,87,300/- ధరావత్తు: రూ.8,78,730/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.87,873/-

బి) : (ది.27-03-1996 నాటి దస్తావేజు నెం.605/1996 ప్రకారం) యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఐడిఎ, కొండపల్లి మునిసిపాలిటీ, ఆర్‌యస్ నెం.45, ప్లాట్ నెం.54-బి లోని **మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్‌కు** చెందిన 978.49 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ భూమికి సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.54-ఎ మరియు 54-సి, **పడమర** : 12 మీ॥ వెడల్పుగల రోడ్, **ఉత్తరం** : 12 మీ॥ వెడల్పుగల రోడ్, **దక్షిణం** : ప్లాట్ నెం.54-ఇ. **అక్షాంశ-రేఖాంశములు : 16.652590, 80.554154**

రిజర్వు ధర: రూ.55,38,600/- ధరావత్తు: రూ.5,53,860/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.55,386/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

ప్రదేశం : విజయవాడ, తేది : 06-09-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించాలి : కమిషనర్

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: నగరంలోని ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లు, డ్రైన్ల పై ఉన్న ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించి, మరల ఆక్రమణలు జరుగకుండా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని చుట్టుగుంట సెంటర్, నందివెలుగు రోడ్డు, యాదవ బజార్, బాలాజీ నగర్, బుడంపాడు తదితర ప్రాంతాలలో పర్యటించి ఆక్రమణలను, అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులపై అందిన ఫిర్యాదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, డి.ఈ.ఈ హనీఫ్, ఏ.ఈ ప్రసాద్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి భారీ విరాళం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పి.ఎ.ఎస్ కళాశాల పూర్వ విద్యార్థి కాకుమాను గ్రామానికి చెందిన నల్లమోతు వెంకటరత్తయ్య (ఏరిస్ రత్తయ్య) పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ అభివృద్ధి నిమిత్తం రూ. 5లక్షల భారీ విరాళాన్ని మంగళవారం కళాశాలనందు సొసైటీ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, సహకార్యదర్శి నర్రా బాలకృష్ణ, రత్తయ్యను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వర్లు, దాసరి సత్యనారాయణ, నర్రా వీరయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, మాజీ ప్రిన్సిపాల్ వై.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

DOCUMENT MISSING

I, **CHINKA VIJAYA LAKSHMI, W/o. VENKATA RAO,** aged 56 years, R/o. Amaravathi(V&Md),Palnadu Dist. A.P. Stated that my Original Regd. Sale Deed vide No.2117/2004 pertaining in D.No. 256/A-1A2 which was registered on the file of SRO, Amaravarthi has been lost by me, while I was getting Xerox copies at Xerox centre in Amaravathi(V) on 20.08.2025. I was enquired but it is not traced. If any one found that document Please inform the above address and Contact Mobile No. **9989206741.**

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం, డోరు నెం.20-291రు కాపురస్తులు మహమ్మద్ మహబూబ్ సుభాని గారి భార్య **షేక్ వహీదాబేగం** (సెల్:9989501522) అను నేను తెలియజేయునది.నా పేరిటకు అగతపరప్పాడు డి.నెం.128/3 నందలి చ.గ.325ల ఆస్తికి సంబంధించిన దస్తావేజులు మరియు లింకు దస్తావేజులు నెం.2262/2015, నెం.2263/2015, నెం.900/2015, నెం.14433/2014, నెం.3913/2005, నెం.2613/2005, నెం.11377/1985, నెం.11376/1985 ఒరిజినల్స్‌ను ది.20-08-2025న నంబూరు స్టేషన్ వద్ద బస్సు దిగి నంబూరు, విబి నగర్‌లోని నా ఇంటి వద్దకు ఆటోలో వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.191/2024 ఇన్ ఓ.ఎస్.నెం. 87/2024

బిట్వీన్ :
1) కుకునూరు రాధారాణి,
2) కుకునూరు సునీత ...పిటీషనర్లు/వాదులు
ఎదిరి
కుకునూరు విజయబాస్కర్ ...రెస్పాండెంటు/ప్రతివాది

టు:
కుకునూరు విజయబాస్కర్, S/o.శ్రీనివాసరావు, C/o.జక్కా రవి, R/o.లాలాపేట పోలీస్ స్టేషన్ ఏరియా, లాలాపేట, గుంటూరు, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఏ. నెం.191/2024 ఇంజక్షన్ పిటీషన్‌ను రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు పంపమని ఆర్డరు వేస్తూ **ది.25-09-2025**కి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబరు దావాలోని ఐ.ఏ. నెం.191/2024ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.25-09-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
వాది తరుపు న్యాయవాది, తెనాలి, సెల్: 9848363744

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 87/2024

బిట్వీన్ :
1) కుకునూరు రాధారాణి,
2) కుకునూరు సునీత ....వాదులు
ఎదిరి
కుకునూరు విజయబాస్కర్ ....ప్రతివాది

టు:
కుకునూరు విజయబాస్కర్, S/o.శ్రీనివాసరావు, C/o.జక్కా రవి, R/o.లాలాపేట పోలీస్ స్టేషన్ ఏరియా, లాలాపేట, గుంటూరు, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను దావా సమన్లు పంపిననూ మీరు తీసుకోనందున కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు దావా సమన్లు పంపమని ఆర్డరు వేస్తూ **ది.25-09-2025**కి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**
వాయిదా తేది.25-09-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
వాది తరుపు న్యాయవాది, తెనాలి, సెల్: 9848363744

14న సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ

ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సీపీఐ జాతీయ ప్రధాన కార్య దర్శిగా.. నల్గొండ లోక్ సభ సభ్యునిగా కృషి చేసిన మహనీ యులు సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు స్థానిక కొత్తపేట మల్లయ్యలింగంభవన్‌లోని వేములపల్లి శ్రీకృష్ణ హాలులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్మరణ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల నేతలు ప్రసంగించి నివాళులర్పించనున్నారు. ఈ నేపథ్యంలో జీవితాంతం తాను నమ్మిన భావజాలానికి అనుగుణంగా కృషి చేసిన సురవరం సుధాకర రెడ్డికి నివాళు లర్పించడానికి వామపక్షవాదులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

జస్ట్ బేక్ నూతన కేక్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలో జస్ట్ బేక్ అనే ఆధునిక బేకరీ షోరూమ్‌ను కోటపాటి శ్రీనివాసరెడ్డి, సతీమణి కనక దుర్గ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గాలు, నగర, పట్టణ ప్రముఖులు పెద్దఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొప్రైటర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా 40 రకాల ప్రత్యేక కేకులు, 30 రకాల స్నాక్స్‌ను ఆకర్షణీయమైన కొత్త డిజైన్లతో తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు. జస్ట్ బేక్‌లో డిజైనర్ కేక్ ప్రత్యేకమైనదిగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పదార్థాలతో తయారీ జరుగుతుందని, ఆధునిక బేకరీ ఉత్పత్తులు మంగళగిరి ప్రజలకు మరింత కొత్త రుచులను పరిచయం చేయబోతున్నామని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో 230 బ్రాంచ్‌లు ఉన్నట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్ట్ బేక్ బ్రాంచ్ పార్ట్నర్ మన్నేటి రాధాకృష్ణ, జస్ట్ బేక్ కంపెనీ బిజినెస్ హెడ్ తాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత విజయకుమారికి సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాచకొండ విజ యకుమారి, ఆమె భర్త చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు జి.శాంత మూర్తిని స్థానిక బ్రాడీపేటలోని యూటీఎఫ్ హాల్‌లో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ డీఈఓ ఏసురత్నం, యూటీఎఫ్ సభ్యులు సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. సమాజ దశాదిశా నిర్దేశించేది ఉపాధ్యాయుడేనని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు.

కళా ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బోయపాలెం డైట్‌లో ఈ నెల 11, 12 తేదీలలో జరిగే కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు సీవీ రేణుక, ఎల్.చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ ఎన్.విమల కుమారి విద్యాశాఖ అధికారులతో కలిసి జరిగే ప్రోగ్రామ్ గురించి వివరించి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో, అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాల చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు అర్హులని గెలుపొందిన వారికి బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతిఒక్కరికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రెండు రోజులపాటు భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నోడల్ అధికారి తెలియజేశారు.

గిరిజన సమాఖ్యకు వన్నె తెచ్చేలా పనిచేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్యను వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాల యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదే శ్ గిరిజన సమాఖ్య సహాయకార్యదర్శిగా నియ మితులైన బి.శ్రీనునాయక్‌ను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమానికి గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లా డుతూ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లపై పోరాటాలు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు (వైవి) మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజలపై అనుసరిస్తున్న ద్వంద వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న గిరిజన సంఘాలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు రావు, మహిళా సమాఖ్య ఏరి యా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ప్రజలు అనేక సమ స్యలు ఎదుర్కొంటున్నారని, వారికోసం ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వి.కోటా నాయక్, ఆర్‌పిఐ పల్నాడు జిల్లా అధ్య క్షులు వంజా ముత్తయ్య, బీసీ నాయకులు కొండ్ర ముట్ల నాగేశ్వరరావు, తుర్లపాటి వెంకట నగేష్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికి నీడి నాగరాజు, పల్నాడు జిల్లా కన్స్యూమర్స్ రైట్ ప్రొడక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు మురికిపూడి ప్రసాద్, రవి నాయక్, చౌటుపల్లి నాగేశ్వరరావు, లక్ష్మాధికారి,ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని, గిరిజన,ఎస్సి, బి.సి,ముస్లిం మైనారిటీల సంఘాల నాయకులు బి.చిన్న నాయక్, పొలపర్తి శ్రీనివాసరావు, సిద్ధాంతి షేక్ కరిముల్లా, పాశం సురేష్, గుంజి బాలసుబ్రమణ్యం, బి. బాలకోటి నాయక్ కంచర్ల శ్రీనివాసరావు, ఆర్ మోహన్ నాయక్, తన్నీరు శ్రీనివాసరావు, బి.అంజిబాబు నాయక్, కె.రామాంజనేయులు, పుట్టా వెంకట బుల్లోడు, చుండూరి ఆనంద్ బాబు, హరి ప్రసాద్, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫలించిన సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-పెదకాకాని : పొతూరులో గల రక్షిత మంచినీటి స్టోరేజీ ట్యాంక్‌ను పొన్నూరు నియోజకవర్గ సీపీఐ పరిశీలించారు. పార్టీ ప్రజల పక్షాన గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో రజక మురుగు చెరువు కట్టలు మంచినీటి స్టోరేజీ ట్యాంకులో కలవడం గురించి గ్రీవెన్స్ డే సందర్భంగా ఇచ్చిన వినతిపత్రాన్ని పురస్కరించుకొని ఆర్‌డబ్ల్యూఎస్ వారు త్వరితగతిన తెగిన చెరువు కట్టలు బాగు చేయడంతో పాటు రక్షిత మంచినీటి చెరువులోని కలుషితమైన నీటిని బయటికి పంపుటకు ఐదు మోటర్లు పెట్టి బయటకు పంపుతున్నామని పంచాయతీ వారు తెలిపారని, ఆ పనులు సజావుగా జరుగుతున్నది లేనిది సీపీఐ నాయకులు సందర్శించడం జరిగిందని సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ మెంబర్ రామ్మోహన్ కూడా అక్కడే ఉండడం వారు కూడా గుంటూరు పక్కన ఉన్న తురకపాలెంలో జరుగుతున్న మరణాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర చెరువులోని నీటిని మొత్తాన్ని బయటికి పంపమని చెప్పినందున బయటకు పంపిస్తున్నామని తెలియజేయడం జరిగిందని, దీనిని సీపీఐగా స్వాగతిస్తున్నామని అన్నారు. త్వరగా చెరువులోని నీటిని బయటకు పెట్టి ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరాను రోజువారీగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఏరియా సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఫ్యాప్టో చైర్మన్, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే 12వ పీఆర్సీ, 30 శాతం ఐఆర్, పెండింగ్ డీఏలు, ఉద్యోగస్తులకు రావాల్సిన ఎరియర్స్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలియజేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, అసెస్మెంట్ బుక్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఏరియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలోని స్కూల్స్, కళాశాల, గ్రామాలలో హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన వ్యక్తిగతంగా హెచ్ఐవీ అంచనా వేసుకొనే క్యూర్ కోడ్ స్టిక్కర్ పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండు నెలల పాటు(ఆగస్టు 12 తేదీన నుంచి అక్టోబర్ 12వ తేదీ వరకు) ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్(హెచ్ఐవీ/ఎయిడ్స్, డ్రగ్ డి అడిక్షన్) కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కోసం రూపొందించిన హెచ్ఐవీ రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్క రణ చేస్తున్నామని అన్నారు. ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ స్కాన్ చేయగానే హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన 14 ప్రశ్నలు వస్తాయని, ఆ ప్రశ్నల ద్వారా ప్రతిఒక్కరూ హెచ్ఐవీ పరీక్ష ఎంతవరకు అవసరమో తెలుసుకోవచ్చని తద్వారా వ్యక్తిగత హెచ్ఐవీ రిస్క్‌ను అంచనా తెలుసుకొని పరీక్ష చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ జిల్లాలోని స్కూల్స్, జూనియర్, డిగ్రీ కళాశాలల వద్ద అంటించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ మురళి కృష్ణ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది పీపీటీసీటీ కౌన్సిలర్ జ్యోతి, అమరావతి ఐసీటీసీ కౌన్సిలర్ సురేష్ బాబు, లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అమర కళాకారుల సంస్మరణ సభలు

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, తెనాలి ఆధ్వర్యంలో గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయంలో మంగళవారం అమర కళాకారుల సంస్మరణలో భాగంగా ప్రజా రచయిత సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, నార్ల చిరంజీవి రచయితలకు స్మృత్యాంజలి ఘటించారు. ఈ సభకు సాహితీవేత్త లక్కరాజు లక్ష్మణరావు అధ్య క్షత వహించి మాట్లాడుతూ ప్రజల్లో నుంచి వచ్చిన కళను ప్రజల కోసం ప్రజా ప్రయోజనాల కోసం ప్రదర్శించాలన్న ధ్యేయంతో ప్రజానాట్యమండలిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన ప్రజా కవులు సుంకర, వాసిరెడ్డి, నార్ల చిరంజీవులు ప్రజల హృద యాలలో చిరస్థాయిగా నిలచిపోయారని చెప్పారు. ప్రజా కవులు సుంకర, వాసిరెడ్డి, చిరంజీవులు కళకు జీవం పోసి ప్రజల్లో నూతన చైతన్యాన్ని ప్రోదిచేసి కమ్యూనిస్టు పార్టీకి ప్రజానాట్యమండలికి కీర్తి ప్రతిష్టలు చేకూర్చారని చెప్పారు. జీవితం చివరి దశవరకు పార్టీలో ఉన్నారని వారు వాడవాడలా కళాప్రదర్శనలిచ్చి ప్రజా చైతన్యం కోసం కృషి చేశా రని అన్నారు. ఉద్యమ నిర్మాతలలో ఒకరైన మద్దు కూరి చంద్రం ప్రోత్సాహంతో ఆనాటి కమ్యూనిస్టు పత్రికలకు వ్యాసాలు, పాటలు, జానపద కళారూ పాలు రాసి విస్తృత ప్రచారం చేశారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ కమ్యూనిస్టు కవి వాసిరెడ్డి భాస్కరరావుతో సుంకర కలసి రాసిన నాటకాలు ప్రజాదరణ పొందాయ న్నారు. వారు రాసిన ముందడుగు, మాభూమి నాటకాలు తయారు చేసి రాష్ట్ర రాష్ట్రేతరంగా వేలాది సంఖ్యలో ప్రదర్శనలిచ్చారని చెప్పారు. సుంకర రాసిన కష్టజీవి బుర్రకథ వేలాది ప్రదర్శనలకు నోచుకుని లక్షలాది ప్రతులు అమ్ముకం జరిగిందని చెప్పారు. వారు పార్టీ నిషేధ సమ యంలో డాక్టర్ రాజారావు నిర్మించిన పుట్టిల్లు సినిమాకు మాటలు పాటలు రాశారని, తద్వారా నమ్మినబంటు, పల్లెటూరు సినిమాలకు పనిచేశారని చెప్పారు. వారు రాసిన ఏది నిజం, నమ్మినబంటు చిత్రాలకు రాష్ట్రపతి అవార్డులు వచ్చాయని చెప్పారు. వారు అభ్యుదయ రచయితల సంఘం ఉద్యమంలో పూర్తికాలం పనిచేసిన గొప్ప రచయిత లుగా పేర్కొన్నారు. వారి బాటలో నేటి యువతరం రచయితలు పయనించాలనే ఆకాంక్షను తెలిపారు. నటుడు బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ నార్ల చిరంజీవి బాలలకు ఎర్రగులాబి, తెలుగుపూలు రచ నలు చేసి బాలల విజ్ఞానానికి తోడ్పడ్డారన్నారు. చిరంజీవి కొన్ని చిత్రాలకు మాటలు, పాటలు రాశా రని మరణించే వరకు కమ్యూనిస్టు పార్టీ ప్రజానాట్య మండలిలో పనిచేశారన్నారు. కార్యక్రమంలో ఇస్కఫ్ నాయకురాలు బెజ్జంకి నాగమణి, సిపిఐ సహాయ కార్యదర్శి తుంగా బాలస్వామి, విజయసారధి, బద్రినాథ్, సయ్యద్ రిహన్‌బాషాలు కూడా మాట్లాడారు. సభా ప్రారంభంలో సుంకర, వాసిరెడ్డి, చిరంజీవిల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్ర స్థాయి సిలంబం పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రాష్ట్ర స్థాయి సిలంబం పోటీలలో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థి పి. యోక్షిత ప్రథమస్థానం సంధించడం ఆనందదాయకమని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం పత్రిక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కిషోర్ తెలియపరుస్తూ ఈ నెల 7 వ తేదిన ఆక్స్ ఫర్డ్ హై స్కూల్, ఉప్పుగుండూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో సిలంబం అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహించబడిన రాష్ట్ర స్థాయి సిలంబం పోటీల్లో కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థిని పి. యోక్షిత (6 వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచి 14 సంవత్సరాల లోపు విభాగంలో ప్రథమ స్థానం సాధించిందన్నారు.ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి సుమారు 100 మంది పైన విద్యార్థులు పాల్గొన్నారు.ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె.యస్.వి.జి.శోభ,కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి,ఎన్. శ్రీనివాసరావు, కరాటే కోచ్ యస్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

ఘనంగా త్రిపురనేని గోపిచంద్ జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : సామాజిక సమస్యల ఇతివృత్తమే గోపీచంద్ రచనలు అని గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంటర్ ఎన్.ఎస్.ఎస్. వి.రామాంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో త్రిపురనేని గోపీచంద్ జయంతి సభను నిర్వహించారు. ఈ సభలో సాహితీవేత్తలు గోపీచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ కొడాలి సోమసుందర రావు మాట్లాడుతూ గోపీచంద్రసేన్సు మధ్యతరగతి జీవిత సంఘటనలకు అద్దంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, వాసవి జాగృతి అధ్యక్షుడు ఎస్.వి ప్రసాద్, మహిళా నాయకురాలు ఎన్.విజయలక్ష్మి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, ఏ.ఏ.ఎన్.ఎం డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, మోకా మాధవరావు, గాది మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వింతగా పచ్చజొన్న మొక్కలు

విశాలాంధ్ర-గంపలగూడెం : నాలుగు నెలల క్రితం విత్తనాలు పడి మొలచిన పచ్చజొన్న మొక్కలు ఎటువంటి ఎరువులు వేయకుండానే 225 ఇంచలు పైగాఎత్తుకి పెరిగి వింతగా కనిపిస్తున్నాయి. సుమారుగా 18 అడుగులు పైనే పెరిగాయి. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. గంపలగూడెం మండలం, తునికిపాడు గ్రామంలో కర్నాటి .కృష్ణారావు అనే వ్యక్తి ఇంట్లో ఉన్న పెరటితోటలో అవి పెరుగుతున్నాయి. ఇప్పటికే వీరి నివాస భవనాన్ని దాటుకుని పెరిగాయి . ఇంత ఎత్తు కి పెరిగినా మొక్కలకి ఎటువంటి కంకులు రాకపోవడం విచిత్రంగా ఉంది అని చూసినవారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్వతహాగా ఆర్గానిక్ కూరగాయలు,ఆకుకూరలు మరియు పూల మొక్కలు పెంచే అలవాటు ఉన్న కృష్ణారావు జొన్న మొక్కలు విరిగిపోయి పడిపోకుండా ఉండటానికివంతో శ్రద్ధగా ప్లాస్టిక్ వైర్లు కట్టి ఆ మొక్కలు పైకి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ వర్షా కాలంలో వచ్చిన ఎన్నో పెద్ద పెద్ద గాలి దుమారాలని మరియు తుఫాను లకి వచ్చిన పెద్ద పెద్ద వర్షాల కి తట్టుకునేలా చేసి వాటిని చూడాలంటే తల ఎత్తి పైకి చూసే అంత ఎత్తుకి పెరగడానికి చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం అని చూసిన వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఆటిజం మీ పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే అడ్డుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రస్తుత కాలంలో మానసిక ఎదుగుదల లోపం కారణంగా చాలా మంది పిల్లలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. అందులో ఆటిజం అనే సమస్య కూడా ఒకటి. వయస్సుకు తగ్గట్లు పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల రాకుండా ఉండే పరిస్థితినే ఆటిజం రెస్ప్లైస్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి అంటారు. ఈ ఆటిజం గర్భం నుంచే మొదలవుతుంది మీ పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోండి" అని ఆయన సూచించారు.మంగళవారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమస్య పిల్లల్లో బాల్యంలోనే ప్రారంభమయ్యే జీవితకాల నాడీ సంబంధిత రుగ్మతగా (న్యూరోలాజికల్ డిజార్డర్) కూడా చెప్పవచ్చు. ఆటిజంనే వాడుక భాషలో మందబుద్ధి అని కూడా పిలుస్తుంటారు. ఇది చాలా అరుదైన సమస్య, ప్రతి వంద మంది పిల్లల్లో ఒక్కరికి మాత్రమే ఉంటుందన్నారు.ఆటిజం సమస్య గల పిల్లల మెదడులోని కొంత భాగం సరిగా పనిచేయనందున వారు మామూలు పిల్లవారిలా వ్యవహరించరు. నిజానికి ఇది పెద్ద ప్రమాదం కానప్పటికీ దీనిని నివారించడంలోనే అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఆటిజం లక్షణాలు మూడేళ్ల వయసు నిండక ముందే కనిపిస్తాయి. ఇది లింగ బేధంతో సంబంధం లేకుండా వచ్చే సమస్య. ఈ సమస్య గల వారు తరచుగా మూర్ఛ, నిరాశ, ఆందోళన, హైపరాక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలను సైతం కలిగి ఉంటారన్నారు.తాను వృత్తిరీత్యా కార్డియాలజిస్ట్‌ని. నా కుమార్తె 2015లో జన్మించింది. ఒక ఏడాది అనంతరం ఆమెకు ఆటిజం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈలోగా, ఆమెకు తీవ్రమైన గట్ ఆరోగ్య సమస్యలు ఉన్నాయని గుర్తించాము. ఆమె గట్ సమస్యలకు పరిష్కారం కనుగొనే ఈ ప్రయాణం 2017లో ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న పిల్లలలో గట్ మైక్రోబయోమ్ పాత్రను అర్థం చేసుకోవడానికి, దానికి చికిత్స చేయడం వల్ల ఆటిస్టిక్ పిల్లల ప్రవర్తనా లక్షణాలు, మొత్తం జీవన నాణ్యత మెరుగుపడుతుందా అని అర్థం చేసుకోవడానికి నన్ను పరిశోధనా మార్గంలోకి నడిపించిందన్నారు. ఒకటి పిండం దశలోనే చికిత్స చేయడం ద్వారా ఆటిజం నివారణ కాగా, మరొకటి ఆటిజాన్ని నిర్వహించడానికి మల మైక్రోబయోటా మార్పిడి చికిత్స అంటారన్నారు .ఆటిస్టిక్ పిల్లలలో గట్-బ్రెయిన్ యాక్సిస్‌ను పరిష్కరించే ఒక ప్రధాన చికిత్స ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ థెరపీని అందించే భారతదేశంలో మొట్టమొదటి సంస్థ రెస్ప్లైస్ ఇన్‌స్టిట్యూట్ దీనిపై అవగాహన కల్పించటానికి ఈనెల 14న విజయవాడలోని సీతారాంపురంలో ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో ఆటిజం సమస్య ఎదుర్కొంటున్న బాలల కోసం ఉదయం 10 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ల కోసం 91000 65552కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

శాంసంగ్ మంచి గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా, గెలాక్సీ ట్యాబ్ ఎస్11ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఇప్పటివరకు అత్యంత తెలివైన, అధునాతన టాబ్లెట్ అనుభవాన్ని అందిస్తుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్, ప్రో-గ్రేడ్ హార్డ్‌వేర్‌ను పెద్ద స్క్రీన్ కోసం ఆప్టిమైజ్ చేసిన అనుభవాలతో కలపడం ద్వారా ప్రయాణంలో అప్రయత్నమైన ఉత్పాదకత కోసం నిర్మించబడింది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా ఇప్పటివరకు వచ్చిన గెలాక్సీ ట్యాబ్‌లలో అత్యంత సన్ననిది. పనితీరులో రాజీ పడకుండా, ఇది ఒక ప్రీమియం టాబ్లెట్ ఎలా ఉండగలదో చూపించడానికి సన్నని ఫార్మ్ ఫ్యాక్టర్‌ను మించిపోతుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా కేవలం 5.1 మిమీ మందం, 692 గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది.

20 వేల మందికి భవిష్యత్-టెక్ శిక్షణనిచ్చేలా శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): : శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన ప్రధాన సీఎస్ఆర్ కార్యక్రమం 'శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్' విస్తరణను ప్రకటించింది. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా ప్రభుత్వ దృష్టికి మద్దతుగా, భారత యువతను భవిష్యత్‌కు సిద్ధమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయాలనే తన నిబద్ధతను ఈ విస్తరణ మరల రుజువు చేస్తోంది. ఈ శిక్షణ కార్యక్రమం 2024లో నాలుగు రాష్ట్రాల్లో ప్రారంభమై, ఈ సంవత్సరం 10 రాష్ట్రాలకు విస్తరించబడుతోంది. 2025 నాటికి 20 వేల మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి భవిష్యత్-టెక్ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది గత సంవత్సరం 3,500 మంది విద్యార్థులకు ఇచ్చిన శిక్షణతో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువ. సాంకేతిక శిక్షణతో పాటు, విద్యార్థులు కార్యాలయ సంసిద్ధతను పెంపొందించడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్‌లో మార్గదర్శకత్వం పొందుతారు. అదనంగా, అర్హత కలిగిన అభ్యర్థులకు సంబంధిత పరిశ్రమల్లో ప్లేస్మెంట్ సహాయాన్ని కూడా అందించనున్నారు.

షారుఖ్ ఖాన్, జగపతి బాబులతో థమ్స్ అప్ కొత్త ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కోకా-కోలా ఇండియా ఐకానిక్ బిలియన్ డాలర్ల బ్రాండ్ థమ్స్ అప్, బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, తెలుగు సినిమా లెజెండ్ జగపతి బాబు నటించిన "బిర్యానీ ఏక్ నహీ, దో హాత్ సే ఖాతే హై" అనే తాజా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం పరిపూర్ణ బిర్యానీ అనుభవానికి ఒక గుర్తు. దీనిని పరధ్యానం లేని లీనమయ్యే ఆచారంగా మారుస్తుంది. గత మూడేళ్లుగా, ఈ బ్రాండ్ థమ్స్ అప్ తో బిర్యానీని ఆస్వాదించే సూక్ష్మ నైపుణ్యాన్ని తీసుకొని దానిని ఒక ప్రసిద్ధ ఆచారంగా మార్చింది. బిర్యానీతో సహజంగా ఇష్టపడే పానీయంగా ప్రారంభమైనది. దీని బలమైన ఫిజ్, ఉరుములతో కూడిన రుచితో, థమ్స్ అప్ భారతదేశ వైవిధ్యమైన బిర్యానీ సంస్కృతిని ఒక భాగస్వామ్య సాంస్కృతిక క్షణంగా ఉన్నతీకరిస్తుంది.

హైదరాబాద్‌లో అపర్ణ ఫార్మాస్యూటికల్స్ పరిశోధన కేంద్రం

విశాలాంధ్ర-విజయవాడ: యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్ (ఏపీఐ లు) మరియు అడ్వాన్స్ డ్రగ్ ఇంటర్మీడియెట్స్‌కు సంబంధించి ప్రముఖ తయారీ సంస్థ అపర్ణ ఫార్మాస్యూటికల్స్, నేడు తమ వృద్ధి ప్రయాణంలో రెండు ముఖ్యమైన మైలురాళ్లను చేరుకున్నట్లు వెల్లడించింది. వీటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలో ఉన్న కంపెనీ తయారీ కేంద్రం, అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూరోపియన్ యూనియన్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ (ఈయుజిఎంపి) స్థలం ఆమోదాన్ని పొందడం కాగా, మరొకటి భారతదేశంలో మొట్టమొదటి వ్యవస్థీకృత లైఫ్ సైన్సెస్ క్లస్టర్ అయిన హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 7,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ అత్యాధునిక పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రమైన అపర్ణ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించింది. దీంతో ఔషధ తయారీ, పరిశోధనలో నాణ్యత, ప్రమాణాలను అనుసరించటం, ఆవిష్కరణల పట్ల అపర్ణ నిబద్ధతను చాటుకుంది.

రాజమండ్రిలో బ్యాంకు ఆఫ్ బరోడా మోగా క్యాంపు

విశాలాంధ్ర-విజయవాడ: భారత్‌లో ప్రభుత్వరంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక సేవల విభాగం కింద శాచురేషన్ క్యాంపెయిన్‌లో భాగంగా రాజమండ్రిలో మెగా క్యాంప్ నిర్వహించింది. ఈ క్యాంపెయిన్ ఈ సంవత్సరం జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించబడుతోంది. దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు. అర్బన్ లోకల్ బాడీల స్థాయిలో ఆర్థిక సమ్మిళితత్వం, సామాజిక భద్రత స్కీములకు సంబంధించి 100శాతం కవరేజిని సాధించాలనేది దీని లక్ష్యం. ఈ మెగా క్యాంపులో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లలిత్ త్యాగి, హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ రితేష్ కుమార్ తదితరులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

బడుగు జీవుల ఆశాజ్యోతి నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వేమూరు నియోజ కవర్గ ప్రజల ఆత్మ బంధువు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు అని సమాజ చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు కొనియాడారు. నక్క ఆనందబాబు పుట్టినరోజు సందర్భంగా గుంటూరు పరిశుద్ధరావు ఆధ్వ ర్యంలో బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న దివ్యాంగుల వసతి గృహం నందు పలువురు దివ్యాంగ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తమ ధ్యేయమని భావించే ప్రజానాయకుడు నక్క ఆనందబాబు అని అన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, ఈ నేపథ్యంలో భవిష్యత్తులో నక్క ఆనందబాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయంగా అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. సాంఘిక సంక్షేమ మంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ విద్యార్థులకు బిఏఎస్ అనే ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలో.. కళాశాలలో చదువుకునే అత్యుత్తమ అవకాశాన్ని కల్పించిన మహోన్నతుడు నక్కా ఆనందబాబు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సూరే తేజ, గుంటూరు చైతన్య, గద్దం ప్రవీణ్, బిల్లా రాజేష్, కర్రీ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వైసీపీ శ్రేణులు మంగళవారం గుంటూరు తరలివెళ్లారు. యూరియా కొరత ఏర్పడటంతో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గుంటూరు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు వెళ్లారు. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులకు యూరియా కట్టలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక అడ్డరోడ్డు సెంటర్ నుంచి 200 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముప్పాళ్ళ మనోహర్, వంగా పోరా రెడ్డి, నల్లిపోయిన శ్రీనివాసరావు, పులి రమేష్, బోడపాటి సుశీల, వలపర్ల కల్పన పాల్గొన్నారు.

పోలీసులపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-తాడికొండ : విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన. తాడికొండ సీఐ కె.వాసు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల రెండవ తేదీన నిడుముక్కల గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి శేఖర్ రెడ్డి వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా గ్రామ దళితులు డీజే ఏర్పాటు చేసుకున్నారు. సౌండ్ ఎక్కువగా రావటంతో సౌండ్ తగ్గించమని విధి నిర్వహణలో ఉన్న పోలీసులు రఘు, రాజేంద్ర కోరారు. సౌండ్ తగ్గించే విషయంలో దళిత యువకులకు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో పోలీసులపై అదే రోజు దాడి జరిగింది. పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులైన బోడపాటి ధర్మరాజు, బోడపాటి నాగరాజు, తాటగిరి పెద్ద గోపయ్య, తాటగిరి కిరణ్, తాటగిరి వంశీ, తాటగిరి భూషణం, గుంటూచార్లెస్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ మంగళవారం తెలిపారు.

గర్భిణీలకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-అమరావతి : ఈ సృష్టికి మూలమే మాతృత్వమని, అలాంటి మాతృమూర్తులు, గర్భిణీలకు ప్రతినెల 9వ తేదీ పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్నామని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. మండల టీడీపీ నాయకులు అమరావతికి చెందిన పోలిశెట్టి సాయిబాబు, సుశీల కుటుంబ సభ్యుల సహకారంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చినటువంటి గర్భిణీలకు మంగళవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పోలిశెట్టి సాయిబాబు మాట్లాడుతూ గర్భిణీలకు పోషకాహారం అందించటం తమ కుటుంబానికి ఎంతో తృప్తిగా ఉందని, ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ప్రతినిధి షేక్ లియాకత్ అలి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి వెంకటేశ్వరరావు, కవిత, వెంకట అభిరామ్, కోలా వెంకటేశ్వరరావు, కోల మల్లి, మల్లెల శివశంకర్, కుంచాల వెంకట్రావు, ఎస్బీ కానిస్టేబుల్ సుబ్బరాయుడు, కోలా సాంబయ్య, తోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత రాకుండా ఏర్పాట్లు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో యూరియా కొరత రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. యూరియా కావలసిన రైతులు తమ గ్రామంలో సంబధిత ఆర్ఎస్‌కే కేంద్రాలను సంప్రదించి యూరియా పొందవచ్చునని, మానిటరింగ్ సెల్ నెంబరు 8309623713 నకు రైతులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చున్నారు.

ప్రజా సమస్యలపై కౌన్సిలర్ల ఏకరువు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజా సమస్యల ప్రస్తావన, అధికారుల సమాధానాల మధ్య మున్సిపల్ అత్యవసర సమావేశం ముగిసింది. మంగళవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన కేవలం మూడు అంశాల ఎజెండాతో అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించారు. సమావేశానికి వైసీపీ తరుపున నలుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. ఎజెండాలో పొందుపరిచిన ఒకటో అంశంపై పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో చిన్న పాటి సమస్యలు సైతం పరిష్కరించటానికి నిధుల కొరత అడ్డంకిగా ఉందని, ఈ క్రమంలో సన్మానాలకు అయ్యే ఖర్చుతో అభివృద్ధి పనులు చేయవచ్చని వాదించారు. ఇందుకు టీడీపీ కౌన్సిలర్ శివకుమారి సన్మానాలు కౌన్సిల్ చివర్లో నిర్వహించుకుందామని సూచించారు. ఈ విషయంలో చైర్మన్ రఫాని కల్పించుకొని పట్టణానికి సేవ చేసిన వారిని సన్మానించుకోవడం సంప్రదాయమని, గతంలో కోవిడ్ సమయంలోనూ సేవలు అందించిన వారికి ఇదే విధంగా సన్మానించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కౌన్సిల్‌కు తియ్యని జ్ఞాపకంగా ఉండి పోతుందని వివరించారు. ఇదే సమయంలో మౌలాలి కుక్కల సమస్య, రోడ్లకు మరమ్మతులు తదితర అంశాలను ప్రస్తావించారు. ఆక్రమణల తొలగింపు కేవలం ఒక్క కేబీ రోడ్డుకే పరిమితం చేశారా అని ప్రశ్నించారు. 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ పట్టణంలోని నీటి సరఫరా సమస్యలపై తన ఆందోళనను వ్యక్తపరిచారు. పట్టణానికి నీటిని సరఫరా చేసే 1500 ఎంఎం పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు ఎక్కువగా వృథా అవుతుందని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో లీకుల సమస్య తీవ్రంగా ఉందని, ఇందువల్ల కలుషిత నీరు సరఫరా అవుతుందని వెల్లడించారు. మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం వీటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు. 32వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర ఖాళీ ప్రదేశాల్లో జంగిల్ క్లీనింగ్ చేయించాలని కోరారు. సమావేశం ముగిసిన సన్మానాల విషయంపై మున్సిపల్ చైర్మన్ రఫాని, పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది.

ఎండమావిలో యువత భవిష్యత్తు: మేడా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యావత్ భారతదేశం మొత్తంలో ఆంధ్ర రాష్ట్రంలో గల ఖనిజ సంపద మరే రాష్ట్రంలో లేదని, అలాంటి రాష్ట్రంలో నేడు అభివృద్ధి లేక యువత భవిష్యత్తు ఎండమావిగా తయారయ్యిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులారా ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం.. మన భద్రత.. ఉద్యోగ.. ఉపాధి అవకాశాల కోసం మీ త్యాగాలను ఆంధ్ర రాష్ట్రం ఆశిస్తుందని, మీకోసం.. మన రాష్ట్ర అభివృద్ధి కోసం.. ఆత్మగౌరవం కోసం నేను ఆత్మ త్యాగానికైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. జై ఆంధ్రప్రదేశ్.. సేవ్ ఆంధ్రప్రదేశ్ మహోన్నత ఉద్యమంలో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందాలని యావత్ ప్రపంచ ఆందోళనకు పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర మేధావులు ప్రస్తుత మైదాన పార్టీలను మన రాష్ట్రము నుండి బహిష్కరించే విధంగా ప్రత్యక్ష పోరాటంలోకి రావాలన్నారు. పాలకులు ఒక తరహా కుట్రతో ఆంధ్రుల బంగారు భవిష్యత్తును చేస్తూ.. వారి సొంత రాజకీయ ప్రయోజనాలకు మార్గం చేసుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రం విభజన జరిగి నేటికీ 12 ఏళ్లు కావొస్తున్నా.. రాష్ట్రం ఏ ఒక్క అభివృద్ధికి నోచుకోలేకపోయిందని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో గొప్ప మేధావులు, ఉద్యమనేతలు ఉన్నప్పటికీ వారికి కూడా అవార్డులు, రివార్డులను ఆశ చూపి వారి ఉద్యమ స్ఫూర్తికి.. ఆంధ్ర భావజాలాన్ని నీరుగారుస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బాగా బలపడిన నేపథ్యంలో విద్యార్థుల్లో ఉద్యమ చైతన్యం, ప్రశ్నించే తత్వం ఆవిరైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి విద్యార్థులు రాష్ట్రాల భవిష్యత్తు కు.. దేశ భద్రతకు దిక్సూచి వలె ఉండేవారని.. కానీ నేటి విద్యార్థుల్లో యుక్తవయసు సన్నగిల్లి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మందకొడి తనంతో దేశ భవిష్యత్తు దోపిడీకి గురవుతుందన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-మాచర్ల : ఎరువుల కొరత సమస్యపై రైతుల పక్షాన పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మంగళవారం పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఘటనపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. రాయితీలు కల్పించి రైతులను ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్మటం దుర్మార్గమన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వస్తున్న ఎరువులు ఏమవుతున్నాయో కూటమి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ హయాంలో ఎరువుల బస్తా రూ.270లకు రైతులకు అమ్మితే, మీ ప్రభుత్వంలో రూ.450ల నుంచి రూ.650ల వరకూ బ్లాక్‌లో అమ్మకాలు జరపటంపై సమాధానం చెప్పాలన్నారు. ఏడాదిన్నర కాలంగా నకిలీ ఎరువులు, పురుగు మందులు, నకిలీ విత్తనాలతో రైతులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఏడాదికి రూ.20 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తానన్న డబ్బులు ఎందుకు వేయలేదో చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డయాబెటాలజీపై సర్టిఫికెట్ కోర్సు కన్వీనర్‌గా డాక్టర్ ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ శాఖ అండ్ ఐఎంఏ కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 2025-2026 డయాబెటాలజీ కోర్స్ కన్వీనర్‌గా పిడుగురాళ్ల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఐఎంఏ ఏపీ జనరల్ సెక్రెటరీ సుభాష్ చంద్ర బోస్, ఐఎంఏ సీజీపీ ఏపీ సెక్రటరీ మురళీమోహన్ సమక్షంలో డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమిస్తూ ధ్రువీకరణ పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్, డాక్టర్ ఎం.సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ దయాబెటాలజీపై ఏడాది కోర్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధుమేహం శరీరంలోని ప్రతీ అవయవంపై ప్రభావం చూపుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ఐఎంఏ వైద్యులతోపాటు అన్నీ స్పెషాలిటీ, సాధారణ వైద్యులు మధుమేహంపై అత్యాధునిక విధానంపై నైపుణ్యం పెంచుకోవాలన్నారు. ఇందుకు ఏడాది సర్టిఫికెట్ కోర్సు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ కన్వీనర్‌గా డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్‌ను నియమిస్తున్నామని తెలియజేస్తూ త్వరలో ప్రారంభం కానున్న కోర్సు వివరాలతో కూడిన బ్రోచర్లను విడుదల చేశారు. శిక్షణ తరగతులకు ప్రముఖ ఫిజీషియన్ సిద్ధార్థ వైద్య కళాశాల జనరల్ మెడిసన్ పూర్వ విభాగాధిపతి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గంటి ఈశ్వర్ సారధ్య బాధ్యత వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సీజీపీ కార్యదర్శి డాక్టర్ ఎంవీవీ మురళీమోహన్, డైరెక్టర్ డాక్టర్ ఎం.ఫర్ని కుమార్, కోర్సు నిర్వాహకులు జి.ఈశ్వర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవకుమార్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బోడెపూడి హనుమయ్య పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఐజీ

విశాలాంధ్ర-పెదకాకాని : జీవితం అంటే చాయిస్ కాదని మనం తీసుకునే నిర్ణయాలపై మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఈగల్ టీం విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. మండల పరిధిలోని నంబూరులో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నిర్వహించిన ర్యాగింగ్, మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐజీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని వాటినుంచి బయట పడటం చాలా కష్టంతో కూడిన అంశం అని అన్నారు. యువత తల్లిదండ్రుల మానసిక బాధను అర్థం చేసుకోవాలని వారి ఆకాంక్ష మేర మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం ద్వారా అనేక ఆపరేషన్లు చేపట్టామని 'ఆపరేషన్ సేవ్ క్యాంపస్'ను ప్రారంభించి విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు సంభందించిన కదలికలు గమనిస్తే 1972 నెంబర్‌కు కాల్ చేసి తెలపాలని సూచించారు. మన్యం ప్రాంతాలలో గంజాయి సాగును కట్టడి చేసి రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి కల్పించామని తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ కేసులలో ఎక్కువ శాతం 25 సంవత్సరాలలోపు యువత ఉండటం గమనార్హమని అన్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెడు స్నేహాలతో యువత మత్తుపదార్థాలకు బానిస అవుతుందని వాటికి ఎంత దూరంగా ఉంటే వారి భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.